సూర్య www.suryaa.com
18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 24 మే 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 211

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ ద్వాదశి సా.4.14, రేవతి ఉ.10.58 వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.37 నుంచి 7.18 వరకు

అభివృద్ధిలో పథంలో

ఈశాన్య రాష్ట్రాలు

6 లో

'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రధాని మోడీ

- ఒకప్పుడు బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరు
- గత దశాబ్ద కాలంలో హింసకు పణంగా మారిన నార్త్‌ఈస్ట్ యువత
- ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం జరగని పని వాటి నిర్మూలన దిశగా అడుగులు
- నిరుద్యోగానికి కేరాఫ్‌గా నిలచిన రాష్ట్రాలలో ఇప్పుడు యువ వికాసం
- ఇక్కడి అభివృద్ధి వేగవంతమే మా ప్రభుత్వ లక్ష్యం

ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా పూరోగమిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటి అభివృృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రసంగించారు.

కేంద్ర మంత్రులతో బాబు

వరుస భేటీలు

- న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సమావేశం
- ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై రాజ్‌నాథ్‌తో చర్చ
- రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులతోపై హెూంమంత్రికి వివరణలు
- అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు ఏపీని కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని మంత్రి జితేంద్ర సింగ్‌కు వినతి
- డిల్లీలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

సఎం చంద్రబాబు నాయుడు దిల్లీ . పర్యటనలో భాగంగా నేడు పలువురు మంత్రులతో వరుసగా సమావేశం అవుతున్నారు. కేంద్ర పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం కోరారు. సమావేశం అనంతరం చర్చలు ఫలవంతంగా సాగాయని చంద్రబాబు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

2 లో

లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

5 లో

- నష్టాల నుంచి వేగంగా కోలుకున్న మార్కెట్లు
- సెన్సెక్స్ 769 పాయింట్లు, నిఫ్టీ 243 పాయింట్లు వృద్ధి

విజయవాడలో రెండు బోగీలతో మెట్రో

2 లో

- తుది రూపుకు వచ్చిన ప్రణాళికలు
- ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు సర్వీసులు
- రుణం ఇచ్చేందుకు ఏఐఐబీ ఆసక్తి
- పార్కింగ్‌లకు ప్రత్యేక స్థలాలు

రష్యా, ఉక్రెయిన్లపై కీలక నిర్ణయం

6 లో

- ఇప్పటికే ఇరుదేశాల ఖైదీల పరస్పర మార్పిడి పూర్తి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్

రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య శాంతిని నెలకొల్పేందుకు అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య జరుగుతున్న శాంతి చర్చలను గురించి ప్రస్తావిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ వైరల్గా మారింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

దేశీయ జల మార్గాలు జల

రవాణాకు అనుకూలం

- జల రవాణా రోడ్డు, రైల్ రవాణా కంటే ఖర్చు తక్కువ
- పోర్టుల అనుసంధానంతో యువతకు మరిన్ని ఉద్యోగాలు
- దేశ ఆర్థిక వ్యవస్థలో జల రవాణా కీలక పాత్ర వహిస్తుంది
- డాక్టర్. జెడ్. శివప్రసాద్, చైర్మన్, ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ



2 లో

రాష్ట్రంలో జల మార్గాల అనుసంధానంతో జల రవాణా సులభతరం అవుతు ందని అందుకు నా వంతు కృృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ జెడ్. శివప్రసాద్ తెలియజేశారు.

రానున్న వర్షా కాలంలో

దోమల వ్యాప్తిని అరికట్టాలి

- వివిధ శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధుల్ని సమర్ధవంతంగా నియంత్రించాలి
- పైనుంచి కింది స్థాయి అధికారులు యాక్టివ్‌గా వ్యవహరించాలి
- అలసత్వాన్ని సహించమన్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- కోవిడ్‌పై ఆందోళన అనవసరం- జాగ్రత్త అవసరమన్న మంత్రి
- ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం
- వ్యాధులపై సమిష్టి పోరాటం అవసరం
- వ్యాధులను అరికట్టేందుకు సమాయత్తంపై మంత్రి సుదీర్ఘ సమీక్ష

కొద్ది రోజుల్లో రాష్ట్రంలో ప్రారంభంకానున్న వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల నివారణ కోసం సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా కృృషి చేయాలని ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు. అపరిశుభ్రత, కలుషిత నీరు మరియు దోమ కాటు ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల వలన ప్రజల జీవన నాణ్యత, ఉత్పాదకతలు దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ రానున్న వర్షాకాలంలో ఆయా వ్యాధులను అదుపు చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని మంత్రి సూచించారు.

3 లో

రాష్ట్రంలో విస్తరిస్తున్న

కరోనా



2 లో

- జిల్లాల్లో మరో ఇద్దరికి..?
- రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు
- కడపలో రెండు, విశాఖలో ఒకటి

కరోనా మహమ్మారి ఏపీలో రీ ఎంట్రీ ఇచ్చింది. 2020లో ప్రపంచ దేశాలకు చుక్కలు చూపించిన కొవిడ్-19 మరోసారి విజృృంభించేందుకు సిద్ధమైంది. ఏపీలో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి.

అంతా ఇంతే!

ఇక్కడ అందరూ నిధుల కోసం ఎదురు చూస్తున్నారు సార్

కోకో రైతులను

ఆదుకుంటాం

- కిలో కు రూ.500 ధరకు కోకో గింజలు కొనుగోలు
- పది నెలల్లోనే రూ. 140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశాం
- పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి

రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా దానిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్ర గృృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్ధసారధితో కలిసి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రికె. అచ్చెన్నాయుడు తో కలిసి పాత్రికేయుల సమావేశం లో పాల్గొన్నారు.

3 లో

హస్తకళలు, చేనేత వస్త్రాలకు

ప్రోత్సాహం

2 లో

- లేపాక్షి- ఆప్కోల మధ్య భాగస్వామ్య ఒప్పందం
- రాష్ట్ర సాంస్కృతిక సంపదను ప్రపంచానికి చాటటమే లక్ష్యం : ఆర్.పి. సిసోడియా

ఉగ్రవాదానికి

స్పాన్సర్ పాకిస్తానే

- ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచమంతటికీ తెలిసిపోయింది
- మోడీ సంకల్పం, సైనికుల అద్భుత ప్రదర్శన వల్లే విజయం
- పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకున్న బీఎస్ఎఫ్
- ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం
- మరోమారు పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డ హోమ్ మంత్రి షా

భారత్‌లో ఉగ్రవాదం పూర్తిగా పాకిస్తాన్ స్పాన్సర్ చేసినదే అనే వాస్తవాన్ని 'ఆపరేషన్ సిందూర్' బయటపెట్టిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకుందని తెలిపారు.

6 లో

సజ్జల భార్గవ్ రెడ్డికి సుప్రీం షాక్ : మీ పోస్టులు మాకు అర్థం కావా?

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతల్ని టార్గెట్ చేస్తూ పోస్టులు పెట్టిన ఆ పార్టీ సోషల్ మీడియా బాస్ సజ్జల భార్గవ్ రెడ్డికి ఇవాళ సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఆయనపై పలు కేసులు నమోదు చేసి అరెస్టుకు సిద్ధమవుతున్న వేళ ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సజ్జల భార్గవ్ రెడ్డికి అక్కడా ఊరట దక్కలేదు. దీంతో పాటు సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు సజ్జల భార్గవ్ కు షాకిచ్చాయి. రాజకీయ ప్రత్యర్థులపై పెట్టిన సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో తాను అరెస్టు కాకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ సజ్జల భార్గవ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులోని జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. ఈ సందర్భంగా సజ్జల భార్గవ్ పెట్టిన పోస్టులపై ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు తమకు అర్థం కావనుకున్నారా అంటూ కీలక ప్రశ్న వేసింది. అలాగే ఏ ఉద్దేశంతో ఈ పోస్టులు పెట్టారో తమకు తెలియదా అంటూ నిలదీసింది. సోషల్ మీడియాలో సజ్జల భార్గవ్, అతని టీమ్ పెట్టిన పోస్టులు భరించరాని స్థాయికి వెళ్లాయని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. తప్పు ఎవరు చేసినా తప్పేనని, వ్యవస్థ ఇలాంటి వాటిని అస్సలు క్షమించదని తెలిపింది. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసిన కేసుల్లో త్వరగా బెయిల్ వస్తుందని అనుకోవద్దని సుప్రీంకోర్టు నిందితులకు తెలిపింది. అలా బెయిల్ ఇస్తే మాత్రం ప్రతీ ఒక్కరూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారని కూడా వ్యాఖ్యానించింది. కాబట్టి ఈ కేసులో సజ్జల భార్గవ్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వడం లేదని తెలిపింది. అయితే రెండు వారాల పాటు అరెస్టు కాకుండా ఊరటనిచ్చింది. ఆలోపు బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని వెల్లడించింది.

ఏపీకి సహకారం కోసం

కేంద్రమంత్రులతో బాబు వరుస భేటీలు

• న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం • ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై రాజ్నాథ్తో చర్చ • రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులతోపై హోంమంత్రికి వివరణలు • అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు ఏపీని కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని మంత్రి జితేంద్ర సింగ్‌కు వినతి • ఢిల్లీలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

న్యూఢిల్లీ: సీఎం చంద్రబాబు నాయుడు దిల్లీ . పర్యటనలో భాగంగా నేడు పలువురు మంత్రులతో వరుసగా సమావేశం అవుతున్నారు. కేంద్ర పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం కోరారు. సమావేశం అనంతరం చర్చలు ఫలవంతంగా సాగాయని చంద్రబాబు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం సంతృప్తినిచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్టాప్ సోలార్ సిస్టమ్లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సిడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఆంధ్రప్రదేశ్కు రూఫ్టాప్ సోలార్ సామర్థ్యం కేటాయింపు కోసం కేంద్ర ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషితో ఫలవంతమైన సమావేశం జరిగిందని ముఖ్య మంత్రి చంద్రబాబు వెల్లడించారు. . అనంతరం రక్షణమంత్రి రాజ్నాథ్ను కలిశారు. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై సీఎం చర్చించారు. బీఈఎల్ డిఫెన్స్ కాంప్లెక్స్, హెచ్ఏఎల్-ఏఎంసీఏపైనా చర్చించినట్లు తెలుస్తోంది. తరువాత కేంద్రమంత్రి సి.ఆర్. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు.. అమిత్షాతో విడిగా కూడా ప్రత్యేక చర్చలు జరిపారు ఏపీ ముఖ్యమంత్రి.. గంటన్నర పాటు అమిత్ షా చంద్రబాబు సమావేశం సాగింది.. ఇటీవల కేంద్రం చేసిన నూతన నేర చట్టాలు అమలుపై చర్చించారు.. ఆ తర్వాత, అమిత్ షాతో విడిగా ప్రత్యేకంగా సమావేశమయ్యారు చంద్రబాబు.. ఈ ప్రత్యేక భేటీలో రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రంలో నెలకున్న రాజకీయ పరిస్థితులను అమిత్ షాకు వివరించినట్టుగా తెలుస్తోంది.. కాగా, రాష్ట్రంలో వివిధ కేసులు, అరెస్టు హాట్ టాపిక్గా మారగా.. ఈ సమయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సుదీర్ఘ చర్చలు జరపడం ఆసక్తికరంగా మారింది.. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటా యి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంత రిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజే శారు.ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశం చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.

నేడు నీతి ఆయోగ్ పాలక మండి సమావేశానికి బాబు

24న భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి హాజరుకానున్న సీఎం చంద్రబాబుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కూడా హాజరవుతారు. నీతి ఆయోగ్ పాలకమండలి 10వ సమావేశంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, అడ్మినిస్ట్రేటర్లు పాల్గొంటారు. మోదీ అధ్యక్షోపన్యాసం తర్వాత అన్ని రాష్ట్రాల సీఎంలకూ మాట్లాడే అవకాశం కల్పిస్తారు.

దేశీయ జల మార్గాలు జల రవాణాకు అనుకూలం

• జల రవాణా రోడ్డు, రైల్ రవాణా కంటే ఖర్చు తక్కువ • పోర్టుల అనుసంధానంతో యువతకు మరిన్ని ఉద్యోగాలు • దేశ ఆర్థిక వ్యవస్థలో జల రవాణా కీలక పాత్ర వహిస్తుంది • జల రవాణాలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి • డాక్టర్. జెడ్. శివప్రసాద్, చైర్మన్, ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో జల మార్గాల అనుసంధానంతో జల రవాణా సులభతరం అవుతుందని అందుకు నా వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ జెడ్. శివప్రసాద్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ గా డాక్టర్ జెడ్. శివప్రసాద్ శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో సంస్థ కార్యాలయంలో సంస్థ సీఈవో జీవీ. రాఘవరావు సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజనరీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాకు మార్గదర్శి ఐటీ, విద్యా శాఖ ల మంత్రి నారా లోకేష్ లు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు ఇవ్వటం సంతోషంగా ఉందని, అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. జల రవాణా లాంటి మంచి ప్రాజెక్ట్ బాధ్యతలను నాకు ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. నా శక్తి వంచన లేకుండా ఇందుకు పనిచేస్తానన్నారు. తక్కువ ఖర్చుతో దేశీయ జల మార్గం ద్వారా రవాణా, కార్గో చాలా సులభతరం అవతుందన్నారు. జల మార్గంతో రవాణా చేయడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రంలో 960 కి.మీ ల పొడవు గల సముద్ర తీర ప్రాంతం ఉందని జల రవాణాకు ఇది ఎంతో అనుకూలమన్నారు. కృష్ణా, గోదావరి, పెన్నా నదుల అను సంధానంతో జల రవాణా కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. దీనివల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. సాగరమాల ప్రాజెక్టుకు అనుసంధానం చేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. పాశ్చాత్య దేశాలు జల రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాయన్నారు. జల రవాణాలో ఉన్న ఇబ్బందులను తొలగించి సంస్థను పురోభివృద్ధిలో పయనించేలా కృషి చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రవాణా శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రోత్సాహంతో సంస్థను ముందుకు తీసుకెళ్లతామన్నారు. పోర్టు లు అనుసంధానం ద్వారా మరిన్ని ఉద్యోగాలు యువతకు లభిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీని పై దృష్టి పెట్టటం సంతోషంగా ఉందన్నారు. జల రవాణా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి నావంతు సహకారం అందిస్తానన్నారు.. జల రవాణాలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని డాక్టర్. జెడ్. శివప్రసాద్ తెలియజేశారు.

హస్తకళలు, చేనేత వస్త్రాల ప్రోత్సాహం అందిస్తాం

• లేపాక్షి- ఆప్కోల మధ్య భాగస్వామ్య ఒప్పందం

• రాష్ట్ర సాంస్కృతిక సంపదను ప్రపంచానికి చాటటమే లక్ష్యం : ఆర్ పి సిసోడియా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంపదను ప్రపంచం ముందుకు తీసుకురావడం లక్ష్యంగా, లేపాక్షి (ఏపీ హ్యాండిక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్), ఆప్కో (ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్) ప్రతినిధులు విజయవాడలోని ఆప్కో కేంద్ర కార్యాలయంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. లేపాక్షి, ఆప్కో ముఖ్య అధికారుల సమక్షంలో శుక్రవారం జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా హాజరయ్యారు. ఈ ఒప్పందం ద్వారా లేపాక్షి ఆప్కో సంస్థలు పరస్పరం తమ అత్యుత్తమ హస్తకళలు, చేతివస్త్రాల ఉత్పత్తులను రెండు సంస్థల షోరూంలలో ప్రదర్శించి విక్రయించేందుకు అవకాశం లభిస్తుంది. ఈ భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ శిల్పకారులు, నేత కారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించడంతో పాటు, వినియోగాదారులకు మరింత సంప్రదాయ సొబగుల అనుభవాన్ని అందించనుంది. ఈ సందర్భంగా ఆర్.పి. సిసోడియా మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం రాష్ట్ర శిల్పకారుల జీవితాలలో మార్పు తీసుకురాగల కీలకమైన అడుగని అభిప్రాయపడ్డారు. లేపాక్షి, ఆప్కో భాగస్వామ్యం ఒక వాణిజ్య ఒప్పందం మాత్రమే కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ కళాకారుల, నేత కార్మికుల కళలకు గౌరవం అందిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరచటానికి ఒక సుస్థిరమైన వేదికను సృష్టించడం అవుతుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్ చేనేత ఉత్పత్తులు, కళాకృతులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును పొందే అవకాశాలు మెరుగవుతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు మార్గ నిర్దేశకత్వంలో రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టే ప్రయత్నంలో జరుగుతున్న కృషికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని సిసోడియా అన్నారు. ఆప్కో, లేపాక్షి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా రెండు సంస్థలు పరస్పరం కలిసి పని చేస్తూ రాష్ట్ర చేనేత కార్మికుల జీవితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వారి కళలను విపణిలోకి తీసుకెళ్ళడంలో ముందడుగుకు ఉపకరిస్తుందన్నారు. సంయుక్త శ్రేయస్సును కాంక్షిస్తూ చేసుకున్న ఈ భాగస్వామ్య ఒప్పందం వాణిజ్య పరంగా ఒక కొత్త మైలురాయి అవుతుందన్నారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఉత్పత్తుల పరస్పర పంపిణీ, షోరూంలలో ప్రదేశాల కేటాయింపు, వ్యూహాత్మక ఖర్చు తగ్గింపుపై స్పష్టమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆప్కో జనరల్ మేనేజర్లు నాగేశ్వరరావు, రాజారావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పార్వతి, అసిస్టెంట్ డైరెక్టర్ బెనహర్, లేపాక్షి మార్కెటింగ్ మేనేజర్ శ్రీధరాచార్యులు, డెవలప్మెంట్ మేనేజర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కొడాలి నానిపై

లుక్ అవుట్ సర్క్యులర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి కొడాలి నానిపై లుక్ ఏపీ ప్రభుత్వం లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసింది.దేశంలోని అన్ని విమానాశ్రయాలు, పోర్టులకు ఒక ప్రత్యేక సర్క్యులర్ పంపించింది నానిపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఏపీ పోలీసులు ఆయనకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. మాజీ మంత్రి కొడాలి నాని ఇటీవల ముంబైలో గుండెకు ఆపరేషన్ చేయించుకున్నారు. ఆయన అమెరికా వెళ్తారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయనకు లుక్ ఔట్ సర్క్యులర్ జారీచేయాలని పోలీసులు నిర్ణయించారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా జారీ చేశారు. తాజాగా కొడాలి నానికి లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు దేశంలోని అన్ని విమానాశ్రయాలు, పోర్టులకు సర్క్యులర్ పంపించారు. ఈ నోటీసులు ఆన్‌లైన్ విధానం ద్వారా అన్ని ఎయిర్ పోర్టులు, ఓడరేవులకు అందాయి. కొడాలి నానిపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన దేశం విడిచి వెళ్లకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు ఏపీ పోలీసులు. కొడాలి నానిపై నమోదైన కేసుల విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఆయన కదలికపై నిఘా పెట్టాలని డీజీపీకి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె. శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. కొడాలి నాని అమెరికా వెళ్లకుండా ఆయన పాస్ పోర్టు సీజ్ చేయాలని కోరారు. దీనిపై కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ప్రస్తుతం పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. టీడీపీకి ఆ పరిస్థితి రాకూడదు- జనసేనతో పొత్తుపై జ్యోతుల నెహ్రూ సంచలనం..!! కొడాలి నానికి రాష్ట్రంలో పాస్‌పోర్టు లేనట్లు సమాచారం. అయితే హైదరాబాద్ చిరునామాతో పాస్‌పోర్టును పొంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆయన అమెరికా వెళ్తారని జోరుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో తాజాగా కొడాలి నానికి ఏపీ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు.

విజయవాడలో రెండు బోగీలతో మెట్రో

• తుది రూపుకు వచ్చిన ప్రణాళికలు • ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు సర్వీసులు • రుణం ఇచ్చేందుకు ఏఐఐబీ ఆసక్తి • పార్కింగ్ లకు ప్రత్యేక స్థలాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడలో మెట్రోను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే ప్రాథమిక ప్రణాళికలను రూపొందించారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసి మరీ.. ప్రణాళికలకు తుది రూపు తీసుకు వచ్చారు. అలాగే దీనిని ఆచరణలోకి తీసుకు వచ్చేందుకు గాను మెట్రో కార్పొరేషన్ అధికారులు రూ.205 కోట్లతో జనరల్ కన్సల్టింగ్ కంపెనీ కోసం టెండరును సైతం పిలిచారు. రెండు బోగీలతో రైళ్లను తాయరు చేయనున్నారు. అయితే ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సేవలు కొనసాగించనున్నారు. దీనిని ఆచరణలోకి తీసుకువచ్చేందుకు గాను మెట్రో కార్పొరేషన్ అధికారులు రూ.205 కోట్లతో జనరల్ కన్సల్టింగ్ కంపెనీ కోసం టెండరును సైతం పిలిచారు. దీంతో పాటు విజయవాడలో మెట్రో ప్రాజెక్టుకు ఇప్పటికే ఏఐఐబీ ఆసక్తి కనబరుస్తున్న విషయం తెలిసిందే. మెట్రో ప్రాజెక్టుకు రుణం ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఈ అంశంలో చర్చలు సాగుతుండగా, కేంద్ర సర్కారు నుంచి అనుమతి లభించగానే ఖరారయ్యే వీలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రయాణికుల సంఖ్య మేరకు.. ప్రతి రైలును మొదట రెండు బోగీలతోనే నడపనున్నారు. రెండు బోగీల్లో దాదాపు 500 మంది వరకు ప్రయాణించే వీలు ఉంటుంది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు, రద్దీ ఉన్న సమయాల్లో ఉదయం 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఈ మెట్రోను నడిపే అవకాశాలు ఉన్నాయి. ఉదయం 9-11, సాయంత్రం 5-7 గంటల ప్రాంతంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. అలాగే సెలవు రోజులు, ఆదివారాల్లో డిమాండ్ తక్కువగా ఉంటే సర్వీసులను కుదించనున్నారు. నగరంలో రానున్న మెట్రో రైలు ప్రాజెక్టు తొలి దశలో రెండు కారిడార్లను నిర్మిస్తారు. 25.90 కి.మీ మేర గన్నవరం విమానాశ్రయం నుంచి పీఎన్బీఎస్ వరకు ఒక కారిడార్, పెనమలూరు నుంచి పీఎన్బీఎస్ వరకు 12.50 కి.మీ మేర రెండో కారడార్ రానున్నాయి. ఈ రెండు మార్గాల్లో మొత్తం 33 స్టేషన్లను ప్రతిపాదించారు. ఈ మెట్రో స్టేషన్లను వీలైనంతగా ఆర్టీసీ, విమానాశ్రయం, రైల్వేతో అనుసంధానం చేయనున్నారు. ఈ మెట్రో స్టేషన్ల నుంచి అన్ని ప్రాంతాలకు వెళ్లేలా సిటీ బస్సులను నడపనున్నారు.

మెట్రో స్టేషన్ల వద్ద ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు..

ప్రతి మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రత్యేకంగా వాహనాల పార్కింగ్ స్థలాన్ని కేటాయించనున్నారు. దీంతో ఎక్కువ మంది మెట్రోను వినియోగించుకునే వీలు ఉంటుంది భావిస్తున్నారు. బహుళ ప్రయాణాల కోసం స్మార్ట్ కార్డులు, సింగిల్ జర్నీ కోసం క్యూఆర్‌తో కూడిన టికెట్లను జారీ చేస్తారు. రూపే, ఈఎంపీ కార్డులతో పాటు ఎన్ఎఫ్‌సీ ఆధారంగా పని చేసే మొబైల్ వ్యాలెట్ల ద్వారా కూడా టికెట్లు ఇవ్వనున్నారు. కేసరపల్లి, పీఎన్బీఎస్, పెనమలూరులో మెట్రో రైలు కోసం ప్రత్యేకంగా విద్యుత్తు సబ్ స్టేషన్లను నిర్మించనున్నారు.

ప్రకాశం జిల్లా ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రకాశం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొమరోలు మండలం, తాటిచెర్లమోటు వద్ద లారీ, కారు ఢీ కొన్న ఘటనలో స్టూవర్టుపురంనకు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మహానంది వెళ్తొస్తున్న భవానీ, నరసింహన్, బబ్లూ, దివాకర్, సన్నీ, అంకాలు మృతి బాధాకరమని అన్నారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

అమరావతి సక్సెస్ కాదు

బాబుకు పాత మిత్రుడు చింతా మోహన్ సలహా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిన అమరావతి రాజధానిని ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా పక్కనబెట్టేసింది. తిరిగి చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని పనుల్ని పునఃప్రారంభించారు. ఇప్పుడు రాజధానిలో పనులు జోరుగా సాగుతున్నాయి. అయితే అమరావతి రాజధాని విషయంలో విపక్షాలు మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. ఇదే క్రమంలో చంద్రబాబుకు మాజీ మిత్రుడైన మాజీ కేంద్రమంత్రి ఒకరు ఇవాళ తన అభిప్రాయం కూడా బయటపెట్టారు. అమరావతి సక్సెస్ కాదని, కృష్ణా నదిలో రాజధాని కడుతున్నారని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ తేల్చిచెప్పేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని విషయంలో పొరపాటు చేస్తున్నాడన్నారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టాలనుకుంటున్నాడని, ఆ డబ్బు ఎవరిదని ప్రశ్నించారు. బ్యాంకుల నుంచి అప్పులు తెస్తున్నారని ఆక్షేపించారు. అమరావతిలో ఓ భవనం నిర్మాణానికి పదింతలు అదనపు ఖర్చు అవుతుందని గుర్తుచేశారు. సెక్రటేరియట్ కోసం 50 అంతస్తుల భవనాన్ని కట్టాలనుకుంటున్నారని, భవిష్యత్తులో ఆ బిల్డింగ్ కూలిపోతే బాధ్యత ఎవరు వహిస్తారని చింతా మోహన్ ప్రశ్నించారు. అమెరికాలో వాషింగ్టన్, మలేషియాలో, అలాగే ఆస్ట్రేలియాలో ఒక మహా నగరాన్ని కట్టాలని ఫెయిలయ్యారని ఆయన తెలిపారు. ఒక మహా నగరాన్ని కట్టేముందు అందరి సలహాలు తీసుకోవాలని, మేధావులతో సంప్రదించాలని, చర్చించాలని ఆయన సూచించారు. సొంత నిర్ణయాలు వద్దని, మొండిగా ముందుకు వెళ్లవద్దని సీఎం చంద్రబాబును ఆయన కోరారు. శివరామ కృష్ణన్ కమిటీ సిఫార్సులో ఏముందని ఆయన ప్రశ్నించారు. అమరావతిలో కట్టమని కమిటీ చెప్పలేదన్నారు. మరోవైపు పేదరికం గురించి సీఎం చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యల్ని సైతం చింతా మోహన్ ఎద్దేవా చేశారు. 2029 నాటికి పేదరికాన్ని తీసేస్తానని ముఖ్యమంత్రి అంటాడని, 15 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన మీరు పేదరికాన్ని ఎంతవరకు తగ్గించగలిగారని ప్రశ్నించారు. మోడీ, బాబు ఇరువురూ కలిసి గూడూరు ప్రజల చెవిలో పూలు పెడుతున్నారని, గూడూరు ప్రజలకు కావాల్సింది దుగ్గరాజ పట్టణం మేజర్ పోర్ట్ నిర్మాణమని ఆయన తెలిపారు.

ఏపీలో విస్తరిస్తున్న కరోనా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కరోనా మహమ్మారి ఏపీలో రీ ఎంట్రీ ఇచ్చింది. 2020లో ప్రపంచ దేశాలకు చుక్కలు చూపించిన కొవిడ్-19 మరోసారి విజృంభించేందుకు సిద్ధమైంది. ఏపీలో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. కడపలోని రిమ్స్ ఆస్పత్రిలో రెండు పాజిటివ్ కేసులు నమోదైనట్లు వార్తలు వస్తున్నాయి. ఏపీలో ఒక్కసారిగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. తాజాగా కడప జిల్లాలో ఇద్దరికి కరోనా సోకినట్లు వార్తలు వస్తున్నాయి. రిమ్స్ ఆస్పత్రిలో రెండు పాజిటీవ్ కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. కానీ ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మే 22న విశాఖపట్నంలో తొలి కరోనా కేసు నమోదైంది. నగరంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ నిర్ధారణ అయింది. ఈమెతో పాటు భర్త, పిల్లలకు కూడా వచ్చి ఉండవచ్చని వైద్యులు అనుమానిస్తున్నారు. అందరికీ వైద్యులు కొవిడ్ పరీక్షలు నిర్వహించారు. వారం రోజులు పాటూ హోం క్వారంటైన్ లో ఉండాలని సూచించారు. మరోవైపు రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కొవిడ్ కేసులు పెరుగుతున్న వేళ అడ్వైజరీను ఏపీ ఆరోగ్య శాఖ జారీ చేసింది. సమూహాలుగా ఏర్పడే పార్టీలు, ఫంక్షన్లు, ప్రార్థనలు ఏమి చేయొద్దు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్‌పోర్ట్ ల్లో మాస్క్ వేసుకోవడం, దూరం గా ఉండటం తప్పనిసరి. 60 ఏళ్లు పైబడిన పెద్ద వాళ్లు, గర్భవతులు ఇంట్లోనే ఉండాలి .. బయటకు రావొద్దు. చేతులు తరచూ కడుక్కోవాలి, దగ్గు లేదా తుమ్ము వస్తే నోరు కప్పుకోవాలి, ముఖాన్ని తాకకుండా చూడాలి. మాస్క్ వేసుకోండి - బహిరంగంగా ఎక్కువ మంది ఉన్న చోట్ల మాస్క్ ధరించడం చాలా అవసరం. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే కోవిడ్ టెస్ట్ చేయించుకోవాలి. విదేశాలకు వెళ్లి వచ్చిన వారు కోవిడ్ పరీక్ష తప్పకుండా చేయించుకోవాలి. అనారోగ్యంగా ఉంటే ఇంట్లోనే ఉండండి, బయటకు వెళ్లకండి - ఇతరులకు వ్యాపించకుండా చూసుకోండి. అదే సమయంలో అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. ఏపీలో రేషన్ కార్డుల గడువుపై సర్కార్ కీలక ప్రకటన-భారీ ఊరట- డీలర్లకు వాట్సాప్ గ్రూప్స్..! మాస్కులు, పీపీఈ కిట్లు, ట్రిపుల్ లేయర్ మాస్కులు అందుబాటులో ఉంచాలి. 24 గంటల పరీక్షల సదుపాయం కలిగిన ల్యాబ్స్ సిద్ధంగా ఉంచాలి. ప్రతి జిల్లాలోని వైద్యాధికారులు అప్రమత్తం కావాలని హెల్త్ డైరెక్టర్ సూచించారు.

డయల్ యువర్ ఈవో

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమ్ల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తులతో నేరుగా మాట్లాడేందుకు మరోమారు వేదికను సిద్ధం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తమ అభిప్రాయాలను, సలహాలను, సమస్యలను నేరుగా టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా ఏర్పాటు చేసిన డ్య యుర్ ఈవో కార్యక్రమం ఈ నెల 24 న నిర్విహించ్నున్నారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో నిర్వహిస్తారు. టీటీడీ ఈవో జె. శ్యామలరావు ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, భక్తుల నుండి ఫోన్ ద్వారా అందే సూచనలను, అభిప్రాయాలను స్వీకరిస్తారు. టీటీడీ సేవలు, యాత్రికుల సౌకర్యాలు, ఇతర నిర్వహణాపరమైన అంశాలపై భక్తులు తమ అమూల్యమైన సలహాలను ఈవోకు నేరుగా తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు 0877-2263261 అనే టెలిఫోన్ నంబర్‌కు డయల్ చేసి తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఈ ఈవో కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

సుప్రీంకోర్టులో కసిరెడ్డికి చుక్కెదురు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఈ కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ రాజ్ కసిరెడ్డి సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈరోజు జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఆయ్న వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసివుచ్చింది. తన కొడుకు అరెస్ట్ సమయంలో నిబంధనలు పాటించడం లేదంటూ కసిరెడ్డి తండ్రి ఉపేందర్ రెడ్డి వేసిన పిటిషన్‌ను కూడా తిర్స్కించింది. ఈ రెండు పిటిషన్లపై గత సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఈరోజు దానికి సంబంధించిన తీర్పును వెల్లడించింది. అరెస్ట్ సక్రమమా కాదా అనేదానిపై మెరిట్స్‌లో వెళ్లకుండా ఈ కేసును పూర్తిగా డిస్పోస్ చేస్తున్నామని తీర్పులో పేర్కొంది. మద్యం స్కాంలో సీఆర్పీసీ 160 ప్రకారం హైదరాబాద్‌లో ఉంటున్న తనకు నోటీసులు జారీ చేసే అధికారం ఏపీ సీఐడీకి లేదంటూ కసిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను విస్తృత ధర్మాసనానికి పంపించామని.. దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని తెలిపింది. రెగ్యులర్ బెయిల్ వంటి విషయాలు హైకోర్టులో చూసుకోవాలని.. ఈ విషయాలను తాము ప్రస్తావించడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఈ దుర్మార్గం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని సూచిస్తోంది : జగన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఎల్లయ్య కుమారుడు హరికృష్ణపై దాచేపల్లి పోలీసులు చేసిన దుర్మార్గం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని సూచిస్తోందని వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే వారిపై హింసకు పాల్పడడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు.

చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారాన్ని వీరికి ఎవరు ఇచ్చారు? థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? దాన్ని సమర్థించుకునేందుకు ఒక కట్టుకథ అల్లుతారా? అని మండిపడ్డారు.

స్వయంగా టీడీపీ నేత కార్లో హరికృష్ణను తరలించి, స్టేషన్లో తీవ్రంగా కొట్టి, సీఐ క్వార్టర్స్‌లో దాచిపెడతారా? హరికృష్ణ తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన చేయకపోతే అతన్ని ఏం చేసేవారు? ఎవరి ఆదేశాలతో, ఎవరి అండతో ఈ దుర్మార్గాలన్నీ చేస్తున్నారు. ఇది రాజ్య హింస కాదా? ఇక పౌరులకు రక్షణ ఏముంటుంది? ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాదంటారా? చట్టాన్ని, న్యాయాన్ని బేఖాతరు చేయడం కాదా? అని నిలదీశారు. చంద్రబాబు గారూ.. రెడ్బుక్ రాజ్యాంగంలో మీరు శిశుపాలుడి మాదిరి పాపాలు చేస్తున్నారు. ఇక ప్రజలు ఎంతమాత్రం సహించరు.

ఈ అంశాన్ని అన్ని వ్యవస్థల దృష్టికీ తీసుకెళతాం. హరికృష్ణకు న్యాయం జరిగేంతవరకూ ఈ వ్యవహారాన్ని విడిచిపెట్టం అని జగన్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వీడియోను కూడా జగన్ పంచుకున్నారు.

కేంద్రం నుంచి ఆర్థికసాయమే కాదు..

అనుకూలమైన ప్రతిపాదనలు కావాలి

మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు



ఢిల్లీ, :2019-24 మధ్య ఏపీలో భారీగా విధ్వంసం జరిగింది వైసీపీ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే పదేళ్లు పడుతుంది మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం - ఇంత వరకు ఎప్పుడూ చూడనటువంటి విధ్వంసం గత ఐదేళ్లలో జరిగింది - గత ప్రభుత్వం రూ.1.20 లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది - వైసీపీ చేసిన విధ్వంసానికి ప్రజలు సరైన తీర్పు ఇచ్చారు - ఎవరూ ఊహించని విధంగా ప్రజలు మాకు విజయం కట్టబెట్టారు - ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి - ఢిల్లీకి వచ్చిన ప్రతీసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నా - మా ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది - ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలి - రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని ప్రహ్లాద్ జోషిని కోరాం - గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించారు - సూర్యఘర్ కింద 35 లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం - సూర్యఘర్ కింద ప్రతి నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలకు విద్యుత్ ఇస్తాం - సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం - కుసుమ్ కింద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతి ఇచ్చింది - రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ హబ్గా మారబోతుంది - గ్రీన్ ఎనర్జీ ద్వారా 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసేందుకు వీలవుతుంది - ఆపరేషన్ సిందూర్ను విజయవంతం చేసిన రాజ్నాథ్‌సింగ్కు అభినందనలు తెలిపాను - జగ్గయ్యపేట-దోలకొండ క్లస్టర్లో 6 వేల ఎకరాలు అందుబాటులో ఉంది - జగ్గయ్యపేట-దోలకొండ క్లస్టర్ను మిస్సెల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరాం - లేపాక్షి-మడకశిర క్లస్టర్లో మిలిటరీ అండ్ సివిల్ ఎయిర్‌క్రాఫ్ట్ , ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరాం - విశాఖ-అనకాపల్లి క్లస్టర్లో నేవల్ ఎక్విప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరాం - కర్నూలు-ఓర్వకల్లు క్లస్టర్లో మిలిటరీ డ్రోన్లు, రొబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెట్స్ తయారీ చేయాలని కోరాం - తిరుపతి ఐఐటీలో డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ పెట్టాలని కోరాం - మా ప్రతిపాదనలకు కేంద్రమంత్రి రాజ్నాథ్‌సింగ్ సానుకూలంగా స్పందించారు - రాష్ట్రంలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరా.. సానుకూలంగా స్పందించారు - జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్తో పోలవరంపై చర్చించాను - పోలవరాన్ని 2027లోపు పూర్తి చేసేలా ప్రణాళిక ఉంది - ఎంత త్వరగా వీలైతే.. అంత త్వరగా పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం - పోలవరం నాణ్యతలో రాజీపడం - రూ.400 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ను గత ప్రభుత్వం దెబ్బతీసింది - గత ప్రభుత్వ నిర్వాకం వల్ల మళ్లీ రూ.980 కోట్లు పెట్టి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం - పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్లు ఖర్చవుతుంది - పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను దారి మళ్లించవచ్చు - పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది లేదు - సముద్రంలో కలిసే నీళ్లను పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తరలిస్తాం - కేంద్రం అనుమతి ఇవ్వగానే పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రారంభిస్తాం - శాంతిభద్రతలపై కేంద్ర హోంమంత్రి అమిత్షా సమీక్షించారు - శాంతిభద్రతల కోసం కేంద్రహోంమంత్రి కొన్ని సూచనలు ఇచ్చారు - అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కోరాం.. సానుకూలంగా స్పందించారు - ఆర్డీటీ అంశాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్షా దృష్టికి తీసుకెళ్లాం - పూర్వోదయ పథకం మరికొన్ని నిధులు ఇవ్వాలని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ను కోరాను - పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు ఆర్థికంగా సహకరించాలని నిర్మలా సీతారామన్ను కోరాం - మా ప్రతిపాదనలకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు - సంక్షేమాన్ని కొనసాగిస్తూనే.. అభివృద్ధి చేస్తున్నాం - సంపద సృష్టించాలంటే ప్రభుత్వం కొత్త విధానాలు తీసుకురావాలి

పుంగనూరును అన్నమయ్యలో

కలుపుతూ నోటిఫికేషన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మెరుగైన పరిపాలన, అభివృద్ధి దృష్ట్యా, ప్రభుత్వం చిత్తూరు జిల్లాలోని పలమనేరు రెవెన్యూ డివిజన్ నుండి పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదం మండలాల మండలాలను, చిత్తూరు జిల్లాలోని చిత్తూరు రెవెన్యూ డివిజన్ నుండి రొంపిచెర్ల, పులిచెర్ల మండలాలను మదనపల్లె రెవెన్యూ డివిజన్ కింద ఉన్న అన్నమయ్య జిల్లాకు బదిలీ చేయాలని ప్రతిపాదిస్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి నోటిఫికేషన్ జారీ చేశారు. జిల్లాలలో నివసిస్తున్న వారి నుండి అభ్యంతరాలు లేదా సూచనలను ఆహ్వానించారు. వీటిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. అన్ని అభ్యంతరాలు లేదా సూచనలు ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖితపూర్వకంగా ఉండాలన్నారు. ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ముప్పై రోజుల గడువు ముగిసేలోపు లేదా అంతకు ముందుగా చిత్తూరు జిల్లా కలెక్టర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకునేలా పంపాలని కోరారు.

కోకో రైతులను ఆదుకుంటాం..

- కిలోకు రూ.500 ధరకు కోకో గింజలు కొనుగోలు..
- పది నెలల్లోనే రూ. 140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశాం..
- పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి..

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా దానిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రికె. అచ్చెన్నాయుడు తో కలిసి పాత్రికేయుల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటలైతే గత ప్రభుత్వంలో విపరీతంగా చెప్పారు. రూ.3 వేల కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ నిధి పెట్టామన్నారు.

ఎంత ఖర్చు చేశారో చూస్తే సున్నా, ఒక్క పైసా కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. అందుకు సంబంధించి ఐదేళ్ళ రికార్డు మా దగ్గర ఉందని మంత్రి చెప్పారు. గత ఐదేళ్ళ రైతుకు ఎన్ని ఇబ్బందులు వచ్చిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు కదా, కనీసం రైతులు, రైతు సంఘాలను ప్రభుత్వం కలవలేదన్నారు. రైతుల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే రూ.140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో నాలుగైదు పంటలకు ధరల్లో ఇబ్బంది వచ్చిందని, అయినా ప్రభుత్వం మాకు సంబంధ లేదని ఊరుకోలేదన్నారు. ఆరు మాసాల నుంచి ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం దానిపైనే దృష్టిపెట్టారన్నారు. మిర్చి పంటకి ఇబ్బందులు వస్తే మిర్చి పండించిన రైతుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో మాట్లాడి పరిష్కరించామన్నారు. మళ్లీ ఈ మధ్య కాలంలో ఏలూరు జిల్లాలో కోకో రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా ప్రకాశం జిల్లాలో (నల్లబర్లీ) పొగాకు రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా మామిడి పండించిన రైతులకు ఇబ్బందులు వచ్చాయని, వీటిపై ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి పెట్టి కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు.

మీరు ఎప్పటికప్పుడు ఈ రాష్ట్రంలో ఏ పంటలు పండుతున్నాయి, ధరలు ఏ విధంగా ఉన్నాయి మీరు దగ్గరగా చూచి రైతుకు ఎక్కడా ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూడమని ఆదేశించామన్నారు. గత రెండు మాసాల నుంచి జిల్లాలో కోకో మీదచాలా ఇబ్బందులు వచ్చాయన్నారు. మేము ఎప్పుడూ తప్పించుకోలేదన్నారు. రెండు మూడు సార్లు మీటింగు పెట్టామన్నారు. మా ప్రిన్సిపల్ సెక్రటరీగారు, కమీషనర్ గారు పెట్టారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని, రైతులు ఆంధోళన చెందుతున్నారని ఈ దృష్ట్యా ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రైతుల దగ్గరకే వచ్చి సమావేశం నిర్వహించి సుమారు 3 గంటలు వారితో చర్చించామన్నారు. ఈ సంవత్సరానికి కోకో కొనుగోలుపై ఒక నిర్ణయం తీసుకున్నామని ఈ విషయంలో దాపరికం లేకుండా ఒక మధ్యస్థ ధర ఉండేలా కంపెనీలతో మాట్లాడటం జరిగిందన్నారు.

కంపెనీల వారు రూ. 450/-కి కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ మరో రూ.50/-లు ప్రభుత్వం భరించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. కోకో ను కిలో రూ.500/-లు కొనుగోలు చేయాలని ప్రస్తుతం రైతుల దగ్గర ఉన్న కోకో గింజలను అన్నింటిని కొనుగోలు చేయాలని స్పష్టం చేయడం జరిగిందన్నారు. చాలా స్పష్టంగా, గట్టిగా చెప్పాం రైతులకు ఎక్కువ ధర వచ్చేలా కంపెనీలతో మాట్లాడాలని సీఎం చెప్పారన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో చాక్లెట్ల తయారీ ఉత్పత్తులు తగ్గాయని దీని మూలంగా కూడా కొంత సమస్య ఏర్పడిందన్నారు. అయితే కంపెనీలను రేపటి నుంచి కోకో కూడా ఎన్ని టన్నులు ఉంటే అంతా కంపెనీలు కొంటాయని, కంపెనీలు ఇచ్చే ధరలకు అదనంగా ప్రభుత్వం కొంత భరిస్తుందన్నారు.

భవిష్యత్తులో కోకోకి కూడా ఒక చట్టం తెచ్చే యోచనలో ఉన్నామని, అంతర్జాతీయ మార్కెట్ లో ఉన్న ధర వచ్చేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. కోకో పంట నాణ్యత విషయంలో రైతులకు శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. కోకో అంతర పంట, రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు.

మరోపక్క నల్ల బర్లీ పొగాకులో చాలా ఇబ్బందులు ఉన్నాయని, ఎగుమతులు ఆగిపోయాయన్నారు. ప్రకాశం జిల్లాలో కూడా రైతులు, కంపెనీలు, పొగాకు బోర్డును కూర్చో బెట్టి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మొత్తం నల్లబర్లి పొగాకు కొనాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. వచ్చే ఏడాది నుంచి డిమాండ్ ఆధారంగా పంట వేసే విషయాన్ని ఆలోచించాలని చెప్పారు. రైతులు ఏ పంటకు ధర వస్తే అదే పంటను ఎక్కువగా వేస్తున్నారని, ఈ సందర్భంలో ధర పతనమైతే నష్టపోతున్నారన్నారు.

ధరలు రాలేదని, కౌలు పెరిగిందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని మంత్రి హితవు పలికారు. ఈ ప్రభుత్వం మీదని, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు తావులేకుండా ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఇది రైతుల ప్రభుత్వమని, వారికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో వ్యవసాయశాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, ఉద్యానవన శాఖ కమీషనరు కె. శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), సొంగా రోషన్ కుమార్, తదితరులు ఉన్నారు.

ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...

ఘటనలో ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఒక లారీ, కారును బలంగా ఢీకొన్న ఘటనలో ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మరో ఇద్దరు గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. జిల్లాలోని కొమరోలు మండలం తాటిచెర్లమోటు సమీపంలో ఈ విషాదకర సంఘటన జరిగింది. బాధితులంతా నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రాన్ని దర్శించుకుని తిరిగి తమ స్వస్థలానికి వెళుతుండగా ఈ ప్రమాదం బారిన పడ్డారు.బాపట్ల జిల్లా స్టువర్టుపురం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మహానంది దర్శనం కోసం కారులో వెళ్లారు. దైవదర్శనం ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్దకు రాగానే, ఎదురుగా వేగంగా వస్తున్న లారీ వీరి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జు అయింది. ప్రమాదంలో గజ్జల అంకాలు (50), గజ్జల జనార్ధన్, గజ్జల భవాని (20), గజ్జల నరసింహ (20), సన్నీ అక్కడికక్కడే మృతి చెందారు. మరణించిన వారిలో మరొకరి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. గాయపడిన వారిని జీతన్, శిరీషగా గుర్తించారు. వీరిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

సినిమా హాళ్ళ బంద్ నిర్ణయంపై విచారణ : మంత్రి దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారనే విషయంపై విచారణ చేపట్టాలని, ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసిన రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్.హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేస్తున్నారనే వార్తలు వచ్చాయి.ఈ క్రమంలో సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి హోం శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కుమార్ విశ్వజిత్ తో మాట్లాడారు.ఈ పరిణామంతోపాటు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక కార్టెల్ గా ఏర్పడి అవాంఛనీయ నిర్ణయాలు తీసుకోవడం గురించీ విచారణ చేయాలన్నారు.

రానున్న వర్షాకాలంలో డ్రోన్లు, యాప్‌ల ద్వారా

దోమల వ్యాప్తిని అరికట్టాలి

- కోవిడ్‌పై ఆందోళన అనవసరం- జాగ్రత్త అవసరమన్న మంత్రి
- ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం
- వ్యాధులపై సమిష్టి పోరాటం అవసరం
- రియాక్టివ్‌గా కాదు...ప్రొయాక్టివ్‌గా ఉండాలి
- గత ప్రభుత్వ హయాంలోలాగ కేసుల వివరాల్ని తక్కువ చేసి చూపొద
- రానున్న వర్షాకాలంలో డ్రోన్లు, యాప్ ల ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టాలి
- అలసత్వాన్ని సహించమన్న మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్
- వ్యాధులను అరికట్టేందుకు సమాయత్తంపై మంత్రి సుదీర్ఘ సమీక్ష

ఎపి స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొద్ది రోజుల్లో రాష్ట్రంలో ప్రారంభంకానున్న వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల నివారణ కోసం సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా కృషి చేయాలని ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు. అపరిశుభ్రత, కలుషిత నీరు మరియు దోమ కాటు ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల వలన ప్రజల జీవన నాణ్యత, ఉత్పాదకతలు దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ రానున్న వర్షాకాలంలో ఆయా వ్యాధులను అదుపు చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాకాలపు వ్యాధులు,- కొన్ని చోట్ల వెల్లడవుతున్న కొవిడ్ సంక్రమణలకు సంబంధించి మంత్రి శుక్రవారం సాయంత్రం మంగళగిరి లోని ఎపి ఐసిసి భవనంలో సంబంధిత ఉన్నతాధికారులతో రెండున్నర గంటలు సమీక్ష చేశారు.

ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం

డ్రోన్లు, మస్కిటీర్ వంటి యాప్ లను వినియోగించుకుని రానున్న వర్షాకాలం, తదనంతరం దోమల వ్యాప్తిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఈ దిశలో సత్ఫలితాలతో వ్యాధుల్ని అరికట్టవచ్చని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా దోమల నిరోధక రసాయనాలను చిమ్మటంతో మంచి ఫలితాలుంటాయని అన్నారు. అదే విధంగా దోమల సాంద్రతను గుర్తించడానికి ఉపయోగపడే మస్కిటీర్ యాప్ ను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

సమిష్టి పోరాటం అవసరం

అపరి శుభ్రత, నీటి కాలుష్యం, నీటి నిల్వ, డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం, బహిరంగ మల విసర్జన వలన సంక్రమించే వ్యాధులను అరికట్టడానికి ఆయా శాఖల స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని మంచి ఫలితాల్ని సాధించేందుకు స్థానిక జిల్లా, క్షేత్ర స్థాయి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. గత సంవత్సరాల డేటా ఆధారంగా ఈ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల(హాట్ స్పాట్స్) వివరాల్ని ఆయా శాఖల అధికారులకు తెలిపి తగు నివారణ చర్యలు చేపట్టేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అవసరాల మేరకు బ్లీచింగ్ పౌడరు మరియు క్లోరిన్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉండేలా ఆయా శాఖలను అప్రమత్తం చేయాలని అన్నారు.

రియాక్టివ్ గా కాదు...ప్రొయాక్టివ్ గా ఉండాలి

వ్యాధులొచ్చాక చూసుకుందాములే అన్న రియాక్టివ్ ధోరణితో కాక ఆయా వ్యాధుల నివారణ దిశగా ముున్ముందు చర్యలతో సీజనల్ వ్యాధుల్ని అరికట్టే దిశగా ప్రొయాక్టివ్ దృక్పథంతో పైనుంచి కింది దాకా ప్రజారోగ్య శాఖ అధికారులు పనిచేయాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వాన్నీ సహించమని మంత్రి యాదవ్ స్పష్టం చేశారు. జిల్లా స్థాయి అధికారులు తరచుగా క్షేత్ర పర్యటనలు చేసి సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు, నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని అన్నారు.

కేసుల వివరాల్ని తక్కువ చేసి చూపొద్దు

గత ప్రభుత్వ హయాంలో మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులకు సంబంధించి వాస్తవ సమాచారాన్ని కప్పిపెట్టి ఆయా వ్యాధుల్ని నివారించడంలో సఫలీకృతమైనామని చెప్పుకునే ప్రయత్నం చేశారని మంత్రి యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అవాస్తవాలతో ఆయా వ్యాధులపై తగిన పోరాటం చేయలేమని, వాస్తవ నివేదికల ఆధారంగానే ప్రభావంతమైన చర్యలు చేపట్టగలమని...కనుక క్షేత్ర స్థాయి నుంచి ఆయా వ్యాధుల సంక్రమణపై వాస్తవ సమాచారాన్ని నివేదించాలని మంత్రి ఆదేశించారుప

కరోనాపై ఆందోళన వద్దు-జాగ్రత్త చాలు

రాష్ట్రంలో గురువారం నాడు విశాఖపట్నంలో ఒక కరోనా కేసు నిర్ధారణ జరిగిన నేపథ్యంలో మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఈ విషయానికి సంబంధించిన పలు అంశాలపై శాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. మొదటి కరోనా కేసుకు గురైన వ్యక్తి కుటుంబంలోనే మరో వ్యక్తితో పాటు, చికిత్సనందించిన ప్రభుత్వ వైద్యునికి కరోనా సోకినట్లు మంత్రి వెల్లడించారు.

ఇరుగు పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో కరోనా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.....అయితే ఈ విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించడం మంచిదని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సలహాలు,సూచనలు చేయలేదని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులతో చర్చించారు.వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సియస్ శ్రీ ఎం. టి. కృష్ణబాబు, కార్యదర్శి డాక్టర్ మంజుల,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డి. వీరపాండియన్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సిరి డిఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు సమీక్షా సమావేశం లో పాల్గొన్నారు.

ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలి

పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనులపై మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు అదనపు మిషనరీ, సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశించారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్ట్ ల సీఈ, ఎస్ఈ, ఈఈ లు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షంతో వేగంగా జరుగుతున్న పనులకు ఆటంకం కలిగిస్తోందని మంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంత్రి తెలిపారు.

తెలుగు విశ్వవిద్యాలయం పునరుద్ధరణలో మంత్రి దుర్గేష్ పాత్ర అభినందనీయం

- తెలుగు వర్సిటీకి వెలుగు తేవడంలో మంత్రి దుర్గేష్ చొరవను కొనియాడుతున్న భాషాభిమానులు, సాహితీవేత్తలు, పండితులు, గోదావరి జిల్లాల ప్రజలు
- చారిత్రక, సాంస్కృతిక, కళా రాజధానికి విశ్వవిద్యాలయ సాధనపై కేబినెట్ దృష్టికి మంత్రి దుర్గేష్ అనేక ప్రతిపాదనలు
- ఎట్టకేలకు రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం
- తూర్పు గోదావరి జిల్లా ప్రజల తరపున సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు సాహిత్యం, సాంస్కృతిక వైభవం విరాజిల్లిన రాజమహేంద్రవరానికి తెలుగు విశ్వవిద్యాలయం పునరుద్ధరణలో మంత్రి కందుల దుర్గేష్ పాత్ర అభినందనీయమని పలువురు సాహితీవేత్తలు, భాషాభిమానులు, గోదావరి జిల్లాల ప్రజలు కొనియాడుతున్నారు. గత ప్రభుత్వం ఈ సాహిత్య పీఠంపై దృష్టి పెట్టకపోవడంతో శిథిలావస్థకు చేరుకొని చీకటి సంతరించుకున్న నేపథ్యంలో చారిత్రక, సాంస్కృతిక, కళా రాజధాని రాజమహేంద్రవరానికి వెలుగులు తెచ్చేందుకు విశ్వవిద్యాలయ సాధనకు తనదైన శైలిలో మంత్రి కందుల దుర్గేష్ చేసిన విశ్వ ప్రయత్నాలకు మార్గం సుగమం అయింది. విశ్వవిద్యాలయ ఆవశ్యకతను పలుమార్లు కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి విజయవంతం కావడంలో సఫలీకృతులయ్యారు. మంత్రి కందుల దుర్గేష్, ఇతర ప్రజా ప్రతినిధుల సహకారం వల్ల రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలపడంతో ఎట్టకేలకు రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రం పునరుద్ధరణకు నోచుకోనుంది. రానున్న రోజుల్లో తెలుగు భాష, సాహిత్య సంస్కృతుల పరిరక్షణకు నిలయంగా ఈ విశ్వవిద్యాలయం పనిచేయనుంది. తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడటమే గాక వారి నైపుణ్యాలను మెరుగుపర్చుకునే అవకాశముంది. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయం ఉనికి కోల్పోవడంతో తిరిగి వర్సిటీని సాధించేందుకు మంత్రి కందుల దుర్గేష్ చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఈ సందర్భంగా గోదావరి ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన మంత్రి కందుల దుర్గేష్ ను పలువురు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి, తెలుగు కళలకు పూర్వ వైభవం వస్తుందనే అభిప్రాయం రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తమవుతుండటం శుభ పరిణామం. ఎందరో పండితులను తీర్చిదిద్దిన బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి మంచి రోజులు ప్రారంభమయ్యాయని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆవశ్యకతను పరిగణలోకి తీసుకొని తమ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపేందుకు కృషి చేసిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విజయవాడలో పట్టుబడ్డిన విదేశీయులు..

- అసలు గుట్టు ఇదే
- కానూరు. తాడిగడపలో 15 మంది పట్టివేత
- 7 గురు యువకులు ఇటీవల హైదరాబాద్ నుంచి వచ్చిన వారే

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడలో నగర పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది యువకులను వారు అదుపులోకి తీసుకున్నారు. పెనమలూరు మండలం కానూరు, తాడిగడపలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్, మయన్మార్‌కు చెందిన 15 మంది యువకులను గుర్తించారు. అనంతరం వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఏడుగురు యువకులు ఇటీవల హైదరాబాద్ నుంచి విజయవాడకు వచ్చినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దీంతో వారందరినీ స్వదేశాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అదీకాక ఇటీవల శరణార్థులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి అనంతరం రాష్ట్రాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించాలని.. అలాగే ఇతర దేశాలకు చెందిన వారిని గుర్తించి.. స్వదేశాలకు పంపించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే వివిధ రాష్ట్రాలు తనిఖీలను ముమ్మరం చేశాయి. అందులో భాగంగా విదేశీయులను గుర్తించి వారి సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపుతున్నారు. అనంతరం వారిని స్వదేశాలకు పంపేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

కాగా, శ్రీలంకకు చెందిన వ్యక్తి తనకు భారత్‌లో ఆశ్రయం కల్పించాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. శ్రీలంక వెళ్లితే తన ప్రాణాలకు ముప్పు ఉందని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన తన పిటిషన్‌లో స్పష్టం చేశాడు. దీనిపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి.. విదేశీయులకు ఆశ్రయం కల్పించడానికి భారత్ ఏమీ ధర్మశాల కాదని స్పష్టం చేసింది. ఆశ్రయం పొందడానికి మరో దేశం వెళ్లాలంటూ సదరు శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

సూర్య
విజయవాడ
శనివారం
24 మే 2025

సంపాదకీయం
editpage@suryaa.com

అప్పుల కుప్ప అగ్రరాజ్యం

అమెరికా దేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖమైన శక్తిగా ఉన్నా, ఆ దేశంలోని పెరుగుతున్న ప్రభుత్వ అప్పులు, ఆర్థిక క్రమశిక్షణ లోపం వంటి అంశాలు ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా 2025 మే నెలలో గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ సంస్థ అయిన మూడీస్ అమెరికా యొక్క క్రెడిట్ రేటింగ్ను ఏఏఏ నుండి ఏఏ1కు తగ్గించింది. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కలకలం రేపే అంశంగా మారింది. అమెరికా లాంటి దేశానికి గల అత్యున్నత రేటింగ్ను తగ్గించడం అనేది పెట్టుబడిదారుల మనోభావాలపై, మార్కెట్ల స్థిరత్వంపై, అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహంపై ప్రతికూల ప్రభావాన్ని చూపించగలదు. ఈ రేటింగ్ తగ్గింపుకు ప్రధాన కారణంగా అమెరికా ప్రభుత్వ అప్పుల పెరుగుదల మరియు వాటిపై చెల్లించాల్సిన వడ్డీ భారాన్ని మూడీస్ ప్రస్తావించింది. గత కొన్ని సంవత్సరాలుగా అమెరికా ఫెడరల్ ప్రభుత్వం భారీ ఖర్చులు చేస్తున్నప్పటికీ, ఆదాయ వనరులు స్థిరంగా లేకపోవడం వల్ల వార్షిక బడ్జెట్ లోటు అధికమవుతోంది. వడ్డీ రేట్లు పెరిగిన నేపథ్యంలో ఈ అప్పులపై చెల్లించాల్సిన వడ్డీ భారం కూడా గతంతో పోల్చితే రెట్టింపు అయింది. 2021 నుండి ప్రారంభమైన వడ్డీ పెంపు చర్యల వల్ల అమెరికా ట్రెజరీ బాండ్లపై చెల్లించాల్సిన వడ్డీ గణనీయంగా పెరిగింది.ఇకపోతే రాజకీయ దృష్టిలోనూ మూడీస్ ఈ రేటింగ్ తగ్గింపును సమర్థించింది. అమెరికా పాలకవర్గాలు మరియు కాంగ్రెస్ సంస్థ పెద్ద ఎత్తున ఖర్చులను తగ్గించడానికి గాని, ఆదాయాన్ని పెంచే విధానాలను అమలు చేయడంలో అసమర్థంగా ఉండటాన్ని ఇది కారణంగా పేర్కొంది. ప్రభుత్వ ఫిస్కల్ పాలసీలో ఉన్న అస్థిరత అమెరికా ఆర్థిక భద్రతను ప్రమాదంలోకి నెట్టేసే అవకాశం ఉందని మూడీస్ హెచ్చరించింది. 2011లో స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్ అండ్ పి) సంస్థ అమెరికా రేటింగ్ను తగ్గించగా, ఇప్పుడు మూడీస్ కూడా అదే బాటలో నడవడం ఆందోళన కలిగించే అంశం. ఈ తగ్గుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై మాత్రమే కాకుండా, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. అమెరికా ట్రెజరీ బాండ్లు గ్లోబల్ మార్కెట్లలో అత్యంత భద్రతగా పరిగణించబడే పెట్టుబడులు. కానీ రేటింగ్ తగ్గిపోవడం వల్ల, వీటిపై పెట్టుబడిదారుల నమ్మకం కొంతమేర తగ్గే అవకాశం ఉంది. ఫలితంగా, అమెరికా ప్రభుత్వానికి భవిష్యత్తులో రుణాలు పొందే సమయంలో అధిక వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఇది ప్రభుత్వ ఖర్చులపై మరింత భారం మోపుతుంది.

డాలర్ ప్రపంచ రిజర్వ్ కరెన్సీ అయిన నేపథ్యంలో, అమెరికా రేటింగ్ తగ్గడమే గాక, ఈ పరిణామం అంతర్జాతీయ వాణిజ్యం మరియు విదేశీ మారకద్రవ్య నిల్వలపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. పలు దేశాలు తమ విదేశీ మారకద్రవ్య నిల్వల్లో డాలర్ ఆధారిత ఆస్తులపై ఆధారపడుతున్నాయి. అయితే అమెరికా ఆర్థిక స్థిరత్వంపై ప్రశ్నలు తలెత్తడం వలన ఈ దేశాల ఆర్థిక విధానాల్లోనూ మార్పులు రావచ్చు.అమెరికా ప్రభుత్వం దీన్ని ఆత్మ పరిశీలనగా తీసుకొని, ఖర్చులను ని కు, ఆదాయ వనరులను మెరుగుపరచేందుకు, ఆర్థిక స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. బడ్జెట్ లోటును తగ్గించకుండా, అప్పులపై వడ్డీ భారం పెరుగుతుండగా, ప్రభుత్వ కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలకు తగినంత నిధులు కేటాయించడం కష్టమవుతుంది. ఇది ప్రజలకు నేరుగా ప్రభావం చూపే అంశం కావడం వల్ల, రాజకీయంగా కూడా ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.ఈ రేటింగ్ తగ్గింపు దేశీయంగా, అంతర్జాతీయంగా కూడా అమెరికా నాయకత్వ ప్రతిష్ఠపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా ప్రభుత్వానికి ఇది ఒక హెచ్చరికలాంటి సూచన. భవిష్యత్తులో దేశ ఆర్థిక పరిస్థితిని నిలకడగా ఉంచాలంటే, సంక్షిప్తకాల రాజకీయ ప్రయోజనాలకంటే దీర్ఘకాలిక ఆర్థిక భద్రతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ చర్య ప్రపంచ దేశాలకు ఒక మేలుకొలుపుగా, అమెరికా ప్రభుత్వానికి మాత్రం ఆర్థిక విధానాల్లో మెరుగుదల కోసం అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

అమెరికా ప్రభుత్వం మూడీస్ తీసుకున్న నిర్ణయాన్ని కొంతవరకు వ్యతిరేకించినా, నిజానికి ఇది ఒక ఆర్థిక మేల్కొలిపే హెచ్చరిక అని పరిగణించాలి. మూడీస్ చెప్పిన ముఖ్యమైన అంశం ఏమిటంటే, అమెరికా ఆర్థిక వ్యవస్థలో పటిష్టత ఉన్నప్పటికీ, పాలక శక్తులు వచ్చే దశాబ్దాల్లో ఆదాయ వ్యయాల పరిమితులను సమతూకంగా ఉంచడంలో కష్టపడుతున్నాయని స్పష్టమవుతోంది. ప్రత్యేకించి పింఛన్ పథకాలు, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ, రక్షణ ఖర్చులు వంటివి అధిక భారం మోస్తున్నాయి. ఈ ఖర్చులు వరుసగా పెరిగితే, రుణ భారం అదుపులో ఉంచటం కష్టమవుతుంది.అంతేకాకుండా, అమెరికా రాజకీయ వ్యవస్థలో ఉన్న గందరగోళం కూడా మూడీస్ రేటింగ్ తగ్గింపుకు కారణమైంది. ఇటీవల డెఫాల్ట్కు దగ్గరగా వచ్చిన డెబ్ట్ సీలింగ్ సమస్య, రాజకీయాల్లో పార్లమెంట్ లో చెలరేగిన విభేదాలు, బడ్జెట్ ఆమోదంలో జాప్యాలు ఇవన్నీ రేటింగ్ సంస్థలకు అమెరికా పాలన మీద నమ్మకాన్ని తగ్గించాయి. ఇది ఒక రాజకీయ వ్యవస్థలో సహజంగా జరిగే ప్రక్రియ అనిపించినా, రేటింగ్ సంస్థల దృష్టిలో ఇది రిస్క్ ఫ్యాక్టర్గా మారింది. ఈ పరిణామం ఇతర దేశాల ప్రభుత్వాలకూ ఒక గమనించదగిన సూచన. అమెరికా పెట్టుబడిదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు ఉండాలి. ప్రభుత్వ వ్యయాలు అధికమవుతున్న నేపథ్యంలో, ఆదాయ వనరులు అంటే పన్నులు, కస్టమ్స్ డ్యూటీలు, సంస్థాగత ఆదాయం ఇలా అన్నింటినీ సమర్థంగా వృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా పబ్లిక్ డెట్ టు జిడిపి నిష్పత్తిని స్థిరంగా ఉంచాలంటే కొత్త ఆర్థిక సంస్కరణలు అవసరం. లేకపోతే, తదుపరి రేటింగ్ అప్డేట్లలో మరింత నెగెటివ్ ప్రభావం చూపే ప్రమాదం ఉంది. మూడీస్ రేటింగ్ తగ్గింపుతో అమెరికా ట్రెజరీ బాండ్లపై పెట్టుబడులు కొంత మేర వెనక్కి తగ్గే అవకాశం ఉంది. ఇది డాలర్ మారకపు విలువ మీద ప్రభావం చూపించడంతో పాటు, అమెరికా డాలర్పై ఆధారపడి ఉన్న దేశాల కరెన్సీల్లో నిస్పష్టత రేపుతుంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఈ రేటింగ్ను చూసి కొత్త వ్యూహాలు వేసే అవకాశం ఉంది. దీని ప్రభావం క్రిప్టోకరెన్సీలు, బంగారం వంటి ప్రత్యామ్నాయ ఆస్తులపై కూడా కనిపించవచ్చు.

ఇంకొంతమంది ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ రేటింగ్ తగ్గింపును అమెరికా ఆర్థిక వ్యవస్థపై నెగెటివ్ సంకేతంగా మాత్రమే చూడకుండా, దీని నుంచి ముందుకు ఎలా సాగాలో చూస్తే మేలుకలుగుతుంది. మూడీస్ వంటి సంస్థలు ప్రభు త్వాలపై భవిష్యత్ భద్రత కోణంలో ఒత్తిడి తెస్తాయి. దీన్ని ప్రభుత్వం మెరుగైన ఆర్థిక పాలనకు మార్గదర్శకంగా తీసుకుంటే, దీర్ఘకాలంలో దేశానికి ప్రయోజనం కలగవచ్చు. ఇది కేవలం అమెరికా సమస్యగా మాత్రమే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గమనించాల్సిన అంశం. ఎందుకంటే అమెరికా బాండ్ మార్కెట్, డాలర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలు, ప్రపంచ వాణిజ్య మార్గదర్శక విధానాలు అన్నీ ఈ ఒక దేశ ఆర్థిక నిబద్ధతపై ఆధారపడి ఉంటాయి. ఈ నేపథ్యంలో అమెరికా తన పరిపాలనా వ్యవస్థలో ఆర్థిక క్రమశిక్షణను మెరుగుపర్చడం, వ్యయ నియంత్రణకు చర్యలు తీసుకోవడం అత్యవసరం. లేకపోతే, మూడీస్ తర్వాత ఫిచ్, స్టాండర్డ్ అండ్ పూర్ లాంటి సంస్థలు కూడా రేటింగ్ తగ్గించే అవకాశం ఉంది.

ఇవన్నీ కలిపి చూసినప్పుడు, మూడీస్ రేటింగ్ తగ్గింపుని గమనించాల్సిన ముఖ్య పరిణామంగా పరిగణించాలి. ఇది అమెరికా ప్రభుత్వం, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములందరికీ ఓ హెచ్చరిక. ఇకపై అమెరికా తన ఆర్థిక బాధ్యతలను సమర్థంగా నిర్వహించి, వ్యయాలపై నియంత్రణ, ఆదాయాల పెంపు వంటి చర్యలు తీసుకోకపోతే, ఈ రేటింగ్ ఇంకా దిగజారే ప్రమాదం ఉంది. అంతేకాదు, ప్రపంచ ఆర్థిక సమీకరణాల్లోనూ మార్పులు రాగలవు.

కారు పార్టీలో కవిత కొత్త కుంపటి?

- తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపుతున్న కవిత లేఖ
- కుటుంబం లోపలే కాక, పార్టీ , భవిష్య రాజకీయాలపైనా తీవ్ర ప్రభావం?
- లేఖ భావోద్వేగపు ప్రకటన మాత్రమే కాదు ఒక రాజకీయ సంకేతంగా కూడా
- పార్టీ ని పునర్నిర్మాణం దిశగా పనిచేయాలనే కోణంలో చూస్తున్నట్టుంది
- బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు అవకాశాలు తగ్గుతున్నాయన్న భావన కూడా ఉంది

**తేజస్వి
హైదరాబాద్**

తెలంగాణ రాజకీయాల్లో తాజాగా సంచలనం రేపుతున్న అంశం- కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు రాసిన ఓ కీలకమైన లేఖ. ఈ లేఖతోనే కేవలం కుటుంబం లోపలే కాక, బీఆర్ఎస్ పార్టీ ఆంతర్యం లోను, భవిష్యత్తు రాజకీయాలపైను తీవ్ర ప్రభావం పడనున్నట్టు స్పష్టమ వుతోంది.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఆ పార్టీ ఆంతర్యంలో అసంతృప్తులు ఒక్కొక్కటిగా బయట పడుతున్నా యి. ముఖ్యంగా కల్వకుంట్ల కవిత చాలా కాలంగా పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించినప్పటికీ, ఇటీవల కాలంలో ఆమెకు ఇచ్చిన ప్రాధా న్యత తక్కువైందని వర్గాలు భావిస్తున్నాయి. పార్లమెంట్ సభ్యురాలిగా, మహిళా సంఘాల ఆందోళనల్లో పాల్గొంటూ, ప్రజల సమస్యలపై స్పం దిస్తూ వచ్చిన కవిత, ఎన్నికల సమయంలో మాత్రం పార్టీ ప్రచారానికి పాక్షికంగానే ఉపయోగించబడినట్టుగా అనిపిస్తోంది. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే, ఆమె ఈ లేఖ రాయడం ఒక భావోద్వేగపు ప్రకట న మాత్రమే కాక, ఒక రాజకీయ సంకేతంగా కూడా భావించవచ్చు.

ఈ లేఖలో కవిత గారు తన హక్కుల కోసం నిలబడుతున్నట్లు, పార్టీ పునరుద్ధరణలో తనకు తగిన పాత్ర ఇవ్వాలనే డిమాండ్ను స్పష్టంగా వెల్లడించినట్టు తెలుస్తోంది. ఆమె పార్టీ మళ్లీ జనాల్లో విశ్వాసం పొందాలంటే యువత, మహిళల మధ్య నమ్మకం పొందేలా పనిచేయాలని, తాను అలాంటి వ్యూహాలను అమలు చేయదలుచుకున్నానని పేర్కొన్నారు. కుటుంబానికి పట్ల గౌరవం ఉన్నా, పార్టీ మీద తనకు ఉన్న ప్రేమ తాను వ్యతిరేకంగా కాకుండా, పునర్నిర్మాణం దిశగా పని చేయాలనే కోణంలో ఈ లేఖను పంపినట్టు పేర్కొన్నారు.

కేసీఆర్ ఈ లేఖపై తక్షణం ఎలాంటి బహిరంగ స్పందన ఇవ్వకపోయినా, పార్టీ వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ఆయన ఈ లేఖను నిశ్చితంగా పరిగణలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కానీ, కేసీఆర్ రాజకీయాల్లో స్పష్టమైన నాయకత్వం చూపించే వ్యక్తిగా, కుటుంబంలో ఎవరి మాటలకీ తలొగ్గే వ్యక్తి కాదన్నది పలు సందర్భాల్లో స్పష్టమైంది. కవిత లేఖను ఆయన తిరస్కరించడం వలన పార్టీ అభివృద్ధి మార్గం కుదించబడే అవకాశం ఉంది.

కవిత కొత్త పార్టీ అవకాశాలు:

కవిత తన అభిప్రాయాలను లేఖ రూపంలో వ్యక్తపరిచిన తర్వాత, రాజకీయ వర్గాల్లో ఆమె స్వతంత్రంగా పార్టీ స్థాపించవచ్చని ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ వాదనలకు బలం ఇస్తున్న కొన్ని ముఖ్యాంశాలు ఉన్నాయి:

బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు అవకాశాలు తగ్గుతున్నాయన్న భావన

ఆమెకు ఉన్న మహిళా సంఘాల మద్దతు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎదుర్కొంటున్న సవాళ్లను రాజకీయంగా ఎదుర్కొనే వ్యూహం

తండ్రి నేతృత్వం నుండి స్వతంత్రంగా తన స్థానం ఏర్పరచుకోవాలన్న ఆత్మస్థైర్యం

ఈ దృష్టికోణంలో చూస్తే, ఆమె స్వంత పార్టీ స్థాపించడం ఆశ్చర్యం కలిగించే విషయం కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ %-% బీజేపీ %-% బీఆర్ఎస్ మధ్యే పోటీ సాగుతోంది. ఈ సమయంలో మహిళల సమస్యలపై ఆధారపడిన, సామాజిక న్యాయాన్ని వేదికగా చేసుకున్న ఓ కొత్త పార్టీకి స్థానం ఉన్నట్టుగా పరిశీలన జరుగుతోంది.

కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు రాసిన ఓ కీలకమైన లేఖ. ఈ లేఖతోనే కేవలం కుటుంబం లోపలే కాక, బీఆర్ఎస్ పార్టీ ఆంతర్యం లోను, భవిష్యత్తు రాజకీయాలపైను తీవ్ర ప్రభావం పడనున్నట్టు స్పష్టమ వుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఆ పార్టీ ఆంతర్యంలో అసంతృప్తులు ఒక్కొక్కటిగా బయట పడుతున్నా యి. ముఖ్యంగా కల్వకుంట్ల కవిత చాలా కాలంగా పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించినప్పటికీ, ఇటీవల కాలంలో ఆమెకు ఇచ్చిన ప్రాధా న్యత తక్కువైందని వర్గాలు భావిస్తున్నాయి

కవిత కొత్త పార్టీ పెడితే ఈ కింది అంశాల లక్ష్యంగా పని చేయొచ్చు.

మహిళా ఓటర్లు: మహిళలపై అణచివేత, లైంగిక అసమానతలు, ఉద్యోగ అవకాశాల లోపం వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఓ రాజకీయ వేదికను కవిత స్థాపించవచ్చు. 'తెలంగాణ తల్లికి అసలైన హక్కులు కావాలి' అనే భావజాలంతో ఆమె ముందుకు రావచ్చు.

బీసీ - ఎస్సీ - మైనారిటీ ఓటర్లు: ఈ వర్గాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ వర్గాలకు న్యాయం జరగలేదన్న విమర్శల నేపథ్యంలో కవిత తన పార్టీ ద్వారా ఈ వర్గాల మద్దతును గెలుచుకునే వ్యూహం అమలు చేయవచ్చు.

యువత: ఉద్యోగాలు, విద్యా అవకాశాలు, స్టార్టప్ ప్రోత్సాహం వంటి అంశాలను ప్రచార శక్తిగా మార్చుకొని, యువతను ఆకర్షించే వ్యూహాన్ని కవిత రూపొందించవచ్చు. ప్రచారం దిశగా సోషల్ మీడియా, యువజన గుంపుల నిర్వహణ, మహిళా సంఘాల ద్వారా ప్రచారం వంటి ఆధునిక రాజకీయ పంథాలను ఉపయోగించవచ్చు. హైబ్రిడ్ ప్రచార మోడల్స్ %-% ఆన్లైన్/ఆఫ్లైన్ మిళితం - ద్వారా ఎక్కువగా ఫస్ట్ టైమ్ ఓటర్లను ఆకర్షించే దిశగా వ్యూహం ఉండవచ్చు

బీఆర్ఎస్ పార్టీపై ప్రభావం:

కవిత కొత్త పార్టీ స్థాపిస్తే బీఆర్ఎస్కు మూడు ప్రధాన దెబ్బలు తగిలే అవకాశం ఉంది. నాయకత్వ లోపం స్పష్టమవుతుంది.పార్టీలో కుటుంబ కలహాలు బహిర్గతం కావడంతో, కేసీఆర్ తటస్థంగా ఉండడం వల్ల పార్టీ లో ఒకదిశలో నాయకత్వం కోల్పోయినట్టు కనిపించవచ్చు.ఓటు బ్యాంక్ చీలుతుంది. బీఆర్ఎస్ పార్టీకి పెద్దగా ఓటింగ్ ఇచ్చిన మహిళలు, బీసీ వర్గాలు కవిత వైపు మొగ్గు చూపవచ్చు. ఇది పార్టీ ఓటు బ్యాంక్ను విభజించడానికి దారితీస్తుంది.అంతర్గత అసంతృప్తులు పెరుగుతాయి. ఇప్పటికే ఎమ్మెల్యేలు, మునిసిపల్ నాయకుల మధ్య ఉన్న అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉంది. కొందరు కవిత పార్టీకి వెళ్ళిపోవచ్చు.

కవిత బీఆర్ఎస్కు పంపిన లేఖ, ఆపై కొత్త పార్టీ స్థాపన ప్రతిపాదనల ద్వారా బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర ప్రభావం చూపే పరిణామాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్లో వర్గీయ రాజకీయాలు, కుటుంబ కేంద్ర రాజకీయాలపై ప్రజల్లో ఇప్పటికే ఉన్న అసంతృప్తిని ఈ పరిణామాలు మరింత పెంచే అవకాశముంది.

ప్రధాన ప్రభావాలు:

పార్టీలో చీలిక: బీఆర్ఎస్కి అనుబంధంగా ఉన్న మహిళా నేతలు, యువ నాయకులు కవిత వైపు మొగ్గు చూపవచ్చు.

ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం: ఒకే కుటుంబానికి చెందిన నేతలు పరస్పరంగా ఆరోపణలు చేసుకోవడం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం తక్కువవుతుంది.

పార్టీ ఓటు బ్యాంక్ విభజన: ముఖ్యంగా మెదక్, నిజామాబాద్, వరంగల్ వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ కవిత పార్టీకి షిఫ్ట్ అయ్యే అవకాశం ఉంది.కేటీఆర్ ప్రభావానికి తగ్గుదల: కవిత పార్టీ విజయవంతమైతే, కేటీఆర్ను భవిష్యత్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా పరిశీలించే ప్రజలలో స్పష్టత తక్కువవుతుంది.

భవిష్యత్ ఎన్నికలపై ఈ పరిణామం తీవ్రంగా ప్రభావం చూపుతుంది. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, కవిత పార్టీ %-% ఈ నాలుగు ప్రధాన రాజకీయ శక్తులుగా మారే అవకాశం ఉంది. ఎవరికీ స్పష్టమైన మెజారిటీ రాకపోతే, కవిత పార్టీ "కింగ్మేకర్"గా మారే అవకాశముంది. ఇది రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యక్షంగా అధికారాన్ని నిర్ణయించే స్థితిని ఆమెకు ఇస్తుంది. సామాజిక మాధ్యమాల్లో కవితకు మద్దతు పెరిగే అవకాశం ఉంది. యువత, మహిళలు ఆమెకు మద్దతు తెలపడం వల్ల ప్రచారం మలుపు తిరగవచ్చు. బీఆర్ఎస్ మీడియా వ్యూహం ఈ నేపథ్యంలో కవితపై విమర్శలతో కూడిన ప్రచారం చేయొ చ్చు. ఆమె తిరుగుబాటును "ఆత్మకేంద్రిత చర్య"గా చిత్రించే ప్రయత్నం చేస్తారు. ఇది ఒకవేళ ప్రజలతో నెరవేర్చిన సమగ్ర ప్రచారంతో తిప్పికొట్టితే, కవిత మద్దతు మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది.

ఇలాంటి విభజనలు తాత్కాలికంగా అనిపించినా, దీని ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో బహుళ మూలాల పోటీ ప్రారంభమవుతుంది. మహిళా నాయకత్వం రాజకీయ ప్రాముఖ్యత పొందుతుంది. బీఆర్ఎస్కు ఇది హెచ్చరిక - పునఃవ్యవస్థీకరణ అవసరం. మొత్తంగా చూస్తే, కవిత తిరుగుబాటు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై పెద్ద మలుపు తీసుకొస్తుంది. ఇది కేవలం ఒక నాయకురాలి నిర్ణయం కాదు, రాష్ట్ర రాజకీయ భవిష్యత్తు పునఃనిర్వచించే పరిణామంగా నిలుస్తుంది.ఏదేమైనప్పటికీ తెలంగాణా రాజకీయ రణరంగంలో కవిత ఒక ప్రధాన పరిణామానికి నాంది పలకబోతుందన్నది మాత్రం కాదనలేని సత్యం.

అలంకార ప్రాయంగా మిగిలి పోతున్న కామన్వెల్త్

- ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి
- ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగం
- బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా మారిన వైనం
- క్వీన్ విక్టోరియా జన్మదినం మే 24 న ఏటా 'ఎంపైర్ డే'గా వైభవం
- సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నది మృగ్యం

**రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494**

కామన్వెల్త్ అనేది.. ఆయా దేశాలు ఎలాంటి లాంఛనప్రాయమైన కట్టుబాట్లు లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్... ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటు కు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ యొక్క అవసరం ఏర్పడింది.

కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు 'ఎంపైర్ డే' అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటి అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాధనను 1898 లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా అమోదించారు. అలా 'ఎంపైర్ డే ' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884 లో, లార్డ్ రోజ్బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని "కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్" గా అభివర్ణించాడు.

ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్కు మధ్య.. ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్ లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు . 70 వేల స్కూళ్ళు , స్టాక్ ఎక్స్చేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరి లో 'ఎంపైర్ డే ' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్ళాలని భావించిన ' మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ ను లాంచనంగా అహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బృందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు. 1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అధ్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901 లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24 వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలని నిర్ణయించారు .

అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది. 1931 లో, యునైటెడ్ కింగ్డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో... ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం క్రింద స్థాపించ బడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడగా, . 1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53 దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది.

ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది.

కామ న్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలో లేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావు భాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి.

విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి.

ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్ ప్రజలు ఉన్నారు. 2024లో, ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ఇది 8.1 బిలియన్లకు చేరుకుందని పేర్కొంది, ప్రపంచ జానాభాలో మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతిపెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే.

2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరవాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించు కున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్లో ఉంది. విద్యా రంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేక రంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు.

అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందుకోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్ల కోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేక పోలేదు

యుద్ధం ఎప్పుడు ఆగునో!

రష్యా, ఉక్రెన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతానే ఉంది. రష్యా ఇటీవల ఎప్పుడు లేనంతగా ఉక్రెన్ పై డ్రోన్ లతో విరుచుకు పడింది. భారీ నష్టం ఉక్రెన్ కు సంభవించిన, కొన్నింటిని కూల్చేశాం అని చెప్పుకుంది. విశ్వం లో ఈ యుద్ధం చాలా నష్టాన్ని తెచ్చి పెడుతోంది. యుద్ధ నివారణకు ట్రంప్ ముందుకు వచ్చినా రెండు దేశాలు తమ ధోరణి విడవటం లేదు. చాలా వరకు రెండు దేశాల్లోని సైనికులకు కూడా ఈ యుద్ధం విసుగు తెప్పిస్తోంది. ఇక పౌరుల విషయం మాములే. ఎప్పుడు యుద్ధం ఆగునో అని ఎదురు చూస్తున్నారు. చర్చల ద్వారానే యుద్ధానికి ముగింపు అనేది వాస్తవం. అయితే ఈ చర్చలు రెండింటికి అంగీకారం కావాలి. ఏ టువంటి నిబంధనలు లేకుండా కాల్పులు ముందు ఆగాలి అని ట్రంప్ చెప్పినందుకు జెలెన్స్కి అమెరికాకు కృతజ్ఞతలు చెప్పాడు. అటు రష్యా కూడా కాల్పుల విరమణకు సిద్ధంగానే ఉంది. ఆశాజనక చర్చలు కొసం ఎదురుచూస్తోంది. రష్యా అసహజ షరతులు కొనసాగిస్తే యుద్ధ నివారణ కష్టం అని జెలెన్ స్కి వ్యాఖ్యానించారు. రష్యా మాత్రం మేము శాంతికి ప్రాముఖ్యం ఇస్తాం, ఉక్రెన్ అది ఉల్లంగిస్తుందని చెప్పారు. ఇలా పరస్పర దొరనులతోనే యుద్ధం కొనసాగుతోంది. పిన్ లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ శాంతి ప్రక్రియకు, కాల్పుల విరమణకు రష్యా అనుమతించ కుంటే ఆ దేశం పై ఆంక్షలు విధిస్తామని చెప్పడం గమనార్హం. ఈ వ్యవహారంలో రష్యా ఆచి తూచి అడుగేస్తుంది. ఉక్రెన్ యుద్ధంలో భారీగానే నష్టపోయింది. అందు నిమిత్తమే కాల్పుల విరమణకు ముందుకు వచ్చింది. ట్రంప్ మాత్రం రెండింటిని సమన్వయం చేసి శాంతి పునరుద్దరించాలి అని ఆరాటపడుతున్నాడు. నేను అధికారం లోకి వస్తే ఒక్క రోజు లోనే రష్యా, ఉక్రెన్ యుద్ధాన్ని ఆపుతా అనే మాట అతనిలో యుద్ధం ఏ దేశానికి క్షేమం కాదు అనే మాట తెలుస్తోంది. రెండు దేశాలతో ట్రంప్ చర్చలు జరుపటం, కాల్పుల విరమనే ముందు జర గాలి అని జెలెన్ స్కి చెప్పటం ముదావహం. ఎటువంటి షరతులు లేకుండా కాల్పులకు రెండు దేశాలు అంగీకరిస్తే ప్రయోజనం ఉంటుంది. ఇప్పుడు కాల్పుల విరమణ రెండు దేశాలు అంగీకరించాలి. కాల్పులు ఆగిపోతే చర్చలకు ప్రాధాన్యత ఉంటుంది. ఏ దేశం కూడ, ఎట్టి పరిస్థితులలో కాల్పులు, దాడులు చేయరాదు. అటువంటి పరిస్థితులలోనే శాంతి చర్చలు సఫలం అవుతాయి. రెండు దేశాల చర్చల కోసమే అమెరికా ప్రయత్నం చేస్తోంది. ఇటీవల ఇస్తాంబుల్ లో చర్చలు అసంపూర్తిగా ముగిసిన దరిమిళ, శాంతి ప్రక్రియ కు, అవకాశం ఉంటుందా అనే అనుమానాలు వస్తున్నాయి. రష్యా పెద్ద దేశం కనుక రష్యా షరతులుఉక్రెన్ అంగీకరించాలి. ఉక్రెన్ కూడా, రష్యా దాడిలో తమ నిర్మాణాలు పునరుద్దరించాలి అనే ఒప్పందం చేసుకోవాలి. దేశాలు శాంతిగా ఉంటేనే విశ్వం బాగుంటుంది. అందుకనే రష్యా, ఉక్రెన్ శాంతి చర్చలు ఫలించాలని, శాంతి కొరకు అటు పుతిన్, ఇటు జెలెన్ స్కి సమాయత్తం అవుతారని, యుద్ధం త్వరలోనే ఆగిపోతుందని ఆశీద్దాం.

-కనుమ ఎల్లారెడ్డి 93915 23027.

769 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్

24,800 ఎగువకు నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. నిన్న భారీ నష్టాలు చవిచూసిన మార్కెట్ సూచీలు.. నేడు అదే స్థాయిలో మళ్లీ పుంజుకున్నాయి. అమెరికా బాండ్ల రాబడులు కొంతమేర తగ్గుముఖం పట్టడం సూచీలకు కలిసొచ్చింది. ముఖ్యంగా ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫైనాన్షియల్, బ్యాంకింగ్ స్టాక్స్ రాణించాయి. నిఫ్టీ మిడ్క్యాప్ 100, స్మాల్ క్యాప్ 100 సూచీలు సైతం మోస్తరుగా లాభపడ్డాయి. ఈక్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 900 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 24,800 ఎగువనకు ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 80,897.00 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,951.99) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,905.17 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 769.09 పాయింట్ల లాభంతో 81,721.08 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 243.45 పాయింట్ల లాభంతో 24,853.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 72 పైసలు బలపడి 85.23గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్ఫార్మా మినహా మిగిలిన స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. ఎటర్నల్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,327 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

జీవవైవిధ్య నిర్వహణ కోసం హెచ్‌సిఎల్‌ఎఫ్ గ్రాంట్

మే 2025భారతదేశంలో గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్ సి ఎల్ టెక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత ఎజెండాను నడిపించే హెచ్ సి ఎల్ ఫౌండేషన్భా రతదేశంలోని ప్రభుత్వేతర సంస్థల వినూత్న గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చే దాని ప్రధాన హెచ్ సి ఎల్ టెక్ గ్రాంట్ చొరవ కోసం వార్షిక వ్యయంలో 45% పెరుగుదలను ₹24 కోట్లకు పెంచినట్లు ప్రకటించింది. , హెచ్ సి ఎల్ టెక్ గ్రాంట్ కొత్త నీటి వర్గం కింద ఆశాజనకమైన ప్రాజెక్టుల కోసం దరఖాస్తులకు తెరిచి ఉంటుంది. పర్యావరణ వర్గం బయోడైవర్సిటీతో భర్తీ చేయబడింది. విద్య మరియు ఆరోగ్య సంరక్షణ వర్గాలు మునుపటిలాగే కొనసాగుతాయి. ఈ వర్గాలలో గెలిచిన ప్రతి ఎన్జిఓ నాలుగు సంవత్సరాల ప్రాజెక్టులకు ₹5 కోట్లు అందుకుంటుంది, అయితే ఎనిమిది రన్నరప్ ఎన్జిఓ లు రెండేళ్ల ప్రాజెక్టులకు ₹50 లక్షలు అందుకుంటాయి. 2026 ఎడిషన్ కోసం మొత్తం గ్రాంట్ ₹24 కోట్లు మరియు 25లో ₹16.5 కోట్లు కేటాయించింది.

స్థిరమైన అభివృద్ధిలో నీటి కీలక ప్రాముఖ్యతను హైలైట్ చేయడం నీటి వర్గం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను పరిష్కరించడానికి మరియు నీటి నిర్వహణను మెరుగుపరచడానికి ప్రభావవంతమైన కమ్యూనిటీ ఆధారిత పరిష్కారాలను నడిపించడం హెచ్ సి ఎల్ టెక్ ఫౌండేషన్ లక్ష్యం. జీవవైవిధ్య వర్గం చూడగలిగే మరియు కొలవగల పర్యావరణ జీవవైవిధ్య ప్రభావాన్ని తీసుకువచ్చే కేంద్రీకృత జోక్యాలను లక్ష్యంగా పెట్టుకుంది.

"నీరు ఒక విలువైన వనరు. భారతదేశంలో నీటి ఒత్తిడిని తగ్గించడానికి దాని బాధ్యతాయుతమైన నిర్వహణ చాలా ముఖ్యమైనది. ఈ చొరవ ద్వారా, నీటి సంరక్షణపై వినూత్న ప్రాజెక్టులపై ఎన్జిఓ లతో భాగస్వామ్యం కావాలని మేము కోరుకుంటున్నాము. అలాగే, దేశవ్యాప్తంగా జీవవైవిధ్య పెంపుపై దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. అందువల్ల, మేము హెచ్ సి ఎల్ టెక్ గ్రాంట్ కింద నీరు మరియు జీవవైవిధ్యం అనే రెండు విభిన్న వర్గాలను ప్రవేశపెట్టాము, అదే సమయంలో మేము విద్య మరియు ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారిస్తున్నాము. మొత్తం ఆర్థిక వ్యయం పెరుగుదల దేశ నిర్మాణం పట్ల మా నిబద్ధతను మరింత బలపరుస్తుంది" అని హెచ్ సి ఎల్ టెక్ గ్లోబల్ సిఎస్ఆర్ వెస్ వీపీ మరియు హెచ్ సి ఎల్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ నిధి పుంధీర్ అన్నారు.

సెప్సిస్ బయోసెన్సర్లను పరిశోధించిన కెఎల్ఈఎఫ్ ఫ్యాకల్టీ మరియు జర్మన్ శాస్త్రవేత్తలు

ఆంధ్రప్రదేశ్‌లోని కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కెఎల్ఈఎఫ్), కెమిస్ట్రీ విభాగానికి చెందిన తమ ఫ్యాకల్టీ సభ్యులలో ఒకరు ఆరోగ్య సంరక్షణ పరిశోధనలో గణనీయమైన తోడ్పాటు అందించారని వెల్లడించింది. కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. అనూష, జర్మనీలోని టియు బెర్గాకాడెమీ ఫ్రీబర్గ్కు చెందిన డాక్టర్ వర్యానెస్ రహీమితో కలిసి సెప్సిస్సు ముందస్తుగా గుర్తించడం కోసం అధునాతన బయోసెన్సర్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిన ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టుపై పనిచేస్తున్నారు. "డెవలప్మెంట్ ఆఫ్ అన్ ఎలక్ట్రోకెమికల్ బయోసెన్సింగ్ ప్లాట్‌ఫాం ఫర్ మల్టీప్లెక్స్ సైమల్టేనియస్ డిటెక్షన్ ఆఫ్ సెప్సిస్ బయోమార్కర్స్" అనే వారి ప్రాజెక్ట్ కు ఇండో-జర్మన్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్ (ఐజిఎస్టిసి) కార్యక్రమం కింద నిధులు సమకూరుస్తుంది. చిన్న రక్త నమూనా నుండి నిమిషాల్లో ఫలితాలను అందించగల బయోసెన్సర్ వర్కింగ్ ప్రోటోటైప్ అభివృద్ధి చేయడం ముఖ్య లక్ష్యాలలో ఒకటి. ఇది వైద్యులు త్వరగా చికిత్స ప్రారంభించడానికి వీలు కల్పిస్తుంది, రోగి మనుగడ రేటును పెంచుతుంది. శాస్త్రీయ ఆవిష్కరణతో పాటు, ఈ ప్రాజెక్ట్ టెక్నాలజీ బదిలీ మరియు స్వల్పస్థతో సహకారాన్ని ప్రోత్సహిస్తుంది, ఆరోగ్య సంరక్షణ రంగంలో వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా, డాక్టర్ అనూష ఆగస్టు 2025లో జర్మనీని సందర్శించనున్నారు. ఆమె అక్కడ ఉండే సమయంలో, టియు బెర్గాకాడెమీ ఫ్రీబర్గ్లోని పరిశోధనా బృందంతో సన్నిహితంగా సహకరించడంతో పాటు నైపుణ్యాన్ని పంచుకుంటారు మరియు బయోసెన్సర్ అభివృద్ధిని వేగవంతం చేయడంలో కృషి చేయనున్నారు.

ఈ విజయంపై కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ, "మా అధ్యాపకులు సాధించిన విజయం పట్ల మేము చాలా సంతోషిస్తున్నాము. ఈ అంతర్జాతీయ భాగస్వామ్యం, ఉమ్మడి పరిశోధన ప్రయత్నం వేగంగా అభివృద్ధి చెందుతున్న బయోసెన్సర్ టెక్నాలజీ రంగానికి గణనీయంగా దోహదపడుతుంది. కెఎల్ఈఎఫ్ లో, మేము శక్తివంతమైన పరిశోధన పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, ఆరోగ్య సంరక్షణను మార్చగల వినూత్న పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాము. పరిశోధనా నైపుణ్యం, విద్యాపరమైన శ్రేష్ఠత మరియు అర్థవంతమైన ప్రపంచ భాగస్వామ్యాల ద్వారా అభివృద్ధి చెందాలని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.

బిగ్ బోల్డ్ ఫ్యామిలీ వెహికల్ కియా కొత్త కారెన్స్ క్లావిస్

న్యూఢిల్లీ: ప్రముఖ మాస్-ప్రీమియం ఆటోమేకర్ అయిన కియా ఇండియా, ఈరోజు భారతీయ వినియోగదారుల కోసం తన బిగ్, బోల్డ్ ఫ్యామిలీ వెహికల్, కొత్త కియా కారెన్స్ క్లావిస్ 11.49 లక్షల నుండి ప్రారంభమయ్యే ఆకర్షణీయ-ంపైన ధరకు ప్రారంభించింది. ఆధునిక, పెద్ద కుటుంబాల కోసం రూపొందించబడిన ఈ ప్రీమియం వినోద వాహనం ఎంపీవి లు మరియు ఎస్యువి ల మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. దాని బోల్డ్ బాహ్య, విశాలమైన ఇంటీరియర్ మరియు అధునాతన లక్షణాలతో, కారెన్స్ క్లావిస్ సౌకర్యం, బహుముఖ ప్రజ్ఞ మరియు శైలిని కోరుకునే కొత్త తరం కుటుంబాలను అందిస్తుంది. కియా ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ శ్రీ జూన్సు చో మాట్లాడుతూ, "మా వ్యూహం యొక్క గుండె వద్ద అత్యాధునిక సాంకేతికత మరియు విలక్షణమైన డిజైన్ ద్వారా శక్తిని పొందే ఆవిష్కరణల కోసం అవిశ్రాంతమైన డ్రైవ్ ఉంది. కారెన్స్ క్లావిస్ ప్రారంభం మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని సూచిస్తుంది, ఇది ప్రగతిశీల, ప్రీమియం మరియు ఉద్దేశ్యంతో నడిచే దృష్టికి మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. మా కస్టమర్ల అంచనాలు అభివృద్ధి చెందుతున్నాయని మేము అర్థం చేసుకున్నాము మరియు కారెన్స్ క్లావిస్తో, మేము చలనశీలత కంటే ఎక్కువ అందిస్తున్నాము, ఇది రోజువారీ ప్రయాణాన్ని మెరుగుపరిచే క్యూరేటెడ్ అనుభవం. అని అన్నారు.

ఓక్లే బ్రాండ్ అంబాసిడర్‌గా క్రికెట్ స్టార్ శుభ్మన్ గిల్

సాంప్రదాయం, సంఘం మరియు ఆధునీకరణ మీద నిర్మించిన భాగస్వామ్యం ఇండియన్ స్పోర్ట్ ల మనుపెన్నడూ లేని కల్ల జోళ్ల బ్రాండ్ సాన్నిహిత్యాన్ని సూచిస్తుంది. ఇండియా,మే 23, 2025: ఓక్లే స్పోర్ట్ ఇండియా న్ క్రికెటర్ అయిన శుభ్మన్ గిల్ ని వారి తరువాత బ్రాండ్ యంబాసిడర్ గా ప్రకటించింది మరియు అతన్ని "భవిష్యత్తు యొక్క కళాకండలు" అనే ఇండియన్ క్యాంపెయిన్ కి ప్రచార మొఖం గా ప్రకటించింది.

శుభ్మన్ గిల్ ప్రపంచ క్రికెట్ లో ఒక యువ నైపుణ్యవంతుడిగా తనకి తానే గా చాలా తక్కువ సమయం లో పేరు తెచ్చుకున్నారు. అతని నిలకడైన అభిప్రాయం, మంచి స్ట్రోక్ ప్లే మరియు ఒత్తిడిలో కూడా మెరుగైన పని తీరు తో గిల్ ప్రపంచం లో ఉండే ఫ్యాన్స్ ని ఆకట్టుకున్నారు మరియు ప్రతి ఆట యొక్క ఫార్మాట్ లో ఎదుగుతున్న స్టార్ అనే బిరుదు తో పాటు పేరు ని సంపాదించుకున్నాడు. అతని సాటి లేని ప్రయాణం మరియు గమ్యాలు భారత యువత కి ఒక ప్రాథమిక సోర్స్ గా పనిచేసాయి. అవి నిబద్ధత ని మరియు నైపుణ్యాన్ని కనబరిచాయి.

భాగస్వామ్యాన్ని అతని ఉత్సుకత తో " నేను ఓక్లే చేరడానికి చాలా ఉత్సుకత తో ఉన్నాను". పనితీరు, ముందుకు కొనసాగుట మరియు స్టైల్ తో ముందు నుంచే బ్రాండ్ అది. అది నాలో విలువలను పెంపొందిస్తుంది. నేను ఈ విభాగానికి ఎప్పుడు వచ్చినా ఓక్లే అనేది క్రికెట్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన భాగం. ఓక్లే లో ఉండే ఆధునిక లెన్స్ మరియు టెక్నాలజీ తో ఫ్రేమ్ పనితీరు ని మెరుగుపరచడానికి సహాయపడతాయి మరియు వాటి స్టైల్ అంటే నాకు చాలా ఇష్టం !" అని శుభ్మన్ గిల్ అన్నారు.

డయాబెటిస్ తగ్గించే ఓరల్ సెమాగ్లుటైడ్

టైప్ 2 డయాబెటిస్ మరియు హృదయ సంబంధ మరియు/లేదా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్న పెద్దలలో ప్లేసిబోతో పోలిస్తే ఓరల్ సెమాగ్లుటైడ్ ప్రధాన ప్రతికూల హృదయ సంబంధ సంఘటనలను 14% తగ్గించింది.సోయుల్ హృదయ సంబంధ ఫలితాల ట్రయల్1. దీనిని అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ (వార్షిక శాస్త్రీయంలో దేటాను ప్రదర్శించారు వికాగోలో జరిగిన సెషన్ మరియు ఎక్స్‌పో, మరియు తరువాత న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్2లో ప్రచురించబడింది.

ఆమోదించబడిన ఏకైక నోటి జిఎల్‌పి -1 ఔషధం కావడంతో, టైప్ 2 డయాబెటిస్ మరియు హృదయ సంబంధ వ్యాధుల నిర్వహణలో ప్రామాణిక సంరక్షణకు అదనంగా నోటి సెమాగ్లుటైడ్ ఈ ప్రమాద

తగ్గింపును ప్రదర్శించింది.

అధ్యయన ఫలితాల గురించి మాట్లాడుతూ, పూణేలోని చెల్లారం డయాబెటిస్ ఇన్స్టిట్యూట్ ఎండోక్రినాలజీ సీఈఓ మరియు చీఫ్ డాక్టర్ ఏజీ ఉన్నికృష్ణన్ ఇలా అన్నారు, "సోయల్ ట్రయల్ నుండి వచ్చిన ఒక ముఖ్యమైన వార్తలో, ఓరల్ సెమాగ్లుటైడ్ ప్రధాన ప్రతికూల హృదయ సంబంధ సంఘటనల ప్రమాదాన్ని తగ్గించగలదని చూపించింది, పాల్గొనేవారు ఇప్పటికే సోడియం-గ్లూకోజ్ కోట్రాన్స్‌పోర్టర్-2 ఇన్హిబిటర్ ఉపయోగిస్తున్నారా లేదా అనే దానితో సంబంధం లేకుండా. ట్రయల్ సమయంలో సోడియం-గ్లూకోజ్ కోట్రాన్స్‌పోర్టర్-2 ఉన్నవారికి మరియు ఉపయోగించని వారికి అందరికీ ప్రయోజనాలు స్థిరంగా ఉన్నాయి. ఇంకా మంచి విషయం ఏమిటంటే, ఈ రెండు చికిత్సలను కలపడం సురక్షితమైన విధానం, టైప్ 2 డయాబెటిస్ను నిర్వహించడానికి మరింత సమగ్రమైన, సమగ్రమైన విధానానికి తలుపులు తెరుస్తుంది. ఈ పురోగతి టైప్ 2 డయాబెటిస్తో నివసించే వ్యక్తుల సంరక్షణను మార్చడమే కాకుండా టైప్ 2 డయాబెటిస్ మరియు హృదయ సంబంధ నిర్వహణకు కొత్త ప్రమాణాన్ని కూడా నిర్దేశిస్తుంది. " అని వివరించారు.

కానన్ ఇండియా తాజా కాన్ విత్ కానన్ ప్రచారం

దేశవ్యాప్తంగా ఉన్న భారతీయుల జీవితాల్లో సాంకేతికత ఎలా లోతుగా పొందుపరచబడిందో వెలుగులోకి తెస్తూ, కానన్ ఇండియా తన తాజా డిజిటల్ ప్రచారం ఇండియా కాన్ విత్ కానన్ ఆవిష్కరించింది. ఈ ప్రచార చిత్రం కానన్ అంబాసిడర్ ఆయుష్మాన్ ఖురానా, వరుణ్ ధావన్ లు నటించి పాపులారిటీలో ఉన్న ఈ బ్రాండ్ కెమెరాలతో కానన్ యొక్క సాంకేతికతను ఉపయోగించే రోజువారీ ప్రజలు నిజ జీవిత కథలను సంగ్రహిస్తుంది, అదిస్మరణను మాత్రమే కాకుండా, దాని ప్రభావాన్ని మరియు సాంకేతికత ఎలా మార్పును కలిగిస్తుందో జరుపుకుంటుంది.

ఇండియా కాన్ విత్ కానన్ ప్రచారం సృజనాత్మకమైన, ప్రొఫెషనల్ చేయగల సాంకేతికత విభిన్న ప్రదేశాలలో అర్థవంతమైన మార్పును ఎలా సృష్టిస్తుందో చూపిస్తుంది. కానన్ యొక్క వినూత్న ఉత్పత్తులు మరియు పరిష్కారాల యొక్క విస్తృతమైన పోర్ట్‌ఫోలియో అన్ని వర్గాల ప్రజలను ఎలా శక్తివంతం చేస్తుందో ఈ చిత్రం హైలైట్ చేస్తుంది - బహుళ-ఫంక్షన్

పరికరంతో తన వ్యాపారం యొక్క ఉత్పాదకత మరియు సామర్థ్యాన్ని పెంచే పారిశ్రామిక వ్యవస్థాపకుడి వరకు, అధునాతన ప్రింటర్లతో ఇంట్లో ప్రాజెక్టులను రూపొందించే విద్యార్థుల, పెద్ద-ఫార్మాట్ ప్రింటర్లతో బ్లూప్రింట్లను జీవం పోసే ఆర్కిటెక్చరల్ స్టూడియోల వరకు, ఈ ప్రచారం ఆశయం మరియు సాధన యొక్క వాస్తవ కథలను ప్రదర్శిస్తుంది. కానన్ యొక్క ఇమేజింగ్ పరిష్కారాలు సురక్షితమైన స్థలాలను సృష్టించడంలో ఎలా సహాయపడతాయో కూడా ఇది చూపిస్తుంది, భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో దాని పాత్రను పునరుద్ఘాటిస్తుంది.

ఈ ప్రచారం గురించి, కానన్ ఇండియా ప్రెసిడెంట్ & సీఈఓ, సీనియర్ డైరెక్టర్ సి. సుకుమారన్ మాట్లాడుతూ "నేడు, సాంకేతికత జకపై ఎంపిక చేసిన ప్రత్యేకాలకు పరిమితం కాలేదు - ఇది రోజువారీ జీవితంలోని ప్రతి అంశంలో, జరుక్కైన వీధుల నుండి కార్పొరేట్లు, వాణిజ్య స్థలాలు మరియు విద్యాసంస్థల వరకు ఉంది. ఈ ప్రచారం ద్వారా, దేశంలోని ప్రతి మూలకు ఆవిష్కరణలు చేరుకున్నప్పుడు విశిష్టిందనే పురోగతి యొక్క వాస్తవ కథలను మేము జరుపుకుంటాము. కాన్సెప్ట్, మా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు వారి విజయం సాధించడానికి శక్తినిచ్చే ఇమేజింగ్ టెక్నాలజీ యొక్క విస్తృతమైన పోర్ట్‌ఫోలియోను అందించడం ద్వారా ఈ సమ్మిళిత వృద్ధిని నడిపించడానికి మేము లోతుగా కట్టుబడి ఉన్నాము." అని అన్నారు.

పటిష్టంగా ఎంఎస్ఎంఈ రుణ వృద్ధి గతి

పటిష్టంగా ఎంఎస్ఎంఈ రుణ వృద్ధి గతి ముంబై: భారత సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) రంగానికి ఇచ్చిన వాణిజ్య రుణాల పోర్ట్‌ఫోలియో 2025 మార్చి 31 నాటికి వార్షికంగా 13 శాతం వృద్ధితో మొత్తం రూ. 35.2 లక్షల కోట్లకు చేరింది. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ మరియు సిడ్బి ఎంఎస్ఎంఈ పల్స్ రిపోర్ట్ మే 2025 ప్రకారం ప్రస్తుత రుణగ్రహీతలకు మరింతగా రుణాలివ్వడం ఇందుకు దోహదపడింది. ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 50 కోట్ల వరకు రుణాలు తీసుకున్న సంస్థలు ఉన్నాయి. బ్యాలెన్స్-స్థాయి తీవ్ర ఎగవేతల పరిమాణం (గడువు తేదీ తర్వాత 90 నుండి 720 రోజులు దాటిపోయి, సబ్-స్టాండర్డ్‌గా రిపోర్ట్ చేయబడినవి) అంతకు క్రితం కనిష్టమైన 1.8 శాతం స్థాయికి తగ్గాయి.

మొత్తం మీద ఎంఎస్ఎంఈలకు సంబంధించిన బ్యాలెన్స్-లెవెల్ ఎగవేతలు 1.8 శాతానికి దిగివచ్చాయి. 2024 మార్చిలో నమోదైన 2.1 శాతం నుంచి 35 బేసిస్ పాయింట్లు మేర తగ్గాయి. రూ. 50 లక్షల నుంచి రూ. 50 కోట్ల వరకు రుణాలు తీసుకున్న రుణగ్రహీతల సెగ్మెంట్ ఈ మెరుగుదలకు తోడ్పడింది. రూ. 10 లక్షల వరకు రుణాలు తీసుకున్న సెగ్మెంట్‌లో మాత్రం తీవ్రత కాస్త పెరిగింది. 2024 మార్చిలో 5.1 శాతంగా ఉండగా 20 25 మార్చి నాటికి 5.8 శాతానికి దిగజారింది. అలాగే, రూ. 10 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు రుణాలు తీసుకున్న సెగ్మెంట్లో కూడా ఎగవేతల స్థాయి స్వల్పంగా పెరిగి 2.9 శాతానికి చేరింది. 2024 మార్చి నాటికి ఇది 2.8 శాతంగా ఉంది. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో వాణిజ్య రుణాలకు డిమాండ్ 11 శాతం పెరిగింది. దీన్ని ఎంక్వైరీల సంఖ్య ప్రాతిపదికన లెక్కిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వార్షిక ప్రాతిపదికన కమర్షియల్ క్రెడిట్ సరఫరా (డిస్బర్సల్స్) 3 శాతం పెరిగింది. అయితే, గత త్రైమాసికంలో (2025 జనవరి-మార్చి) ఇది వార్షిక ప్రాతిపదికన 11 శాతం తగ్గింది. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల మధ్య రుణదాతల్లో రుణాలపై పెరుగుతున్న ఆందోళనలను ఇది ప్రతిఫలిస్తోంది. కొత్త రుణాలు నెమ్మదించినా, కొత్తగా క్యాష్ క్రెడిట్ సదు-పాయాల ద్వారా రుణాన్ని అందించ డమనేది సరికం త్రైమాసికంలో పటిష్టంగా 7 శాతం వృద్ధి) కనపర్చింది. మొత్తం కొత్త రుణాల మంజూరులో (ఒరిజినేషన్) న్యూ-టు-క్రెడిట్ (ఎన్టీసీ) ఎంఎస్ఎంఈ రుణగ్రహీతల వాటా 2025 మార్చి నాటికి పటిష్టంగా 47 శాతంగా ఉన్నప్పటికీ, అంతక్రితం సంవత్సరంలో నమోదైన 51 శాతంతో పోలిస్తే తక్కువగానే ఉంది. 2025 మార్చితో ముగిసిన క్వార్టర్లో ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎన్టీసీ రుణాల్లో 60 శాతాన్ని ఆఫర్ చేశాయి. ఎన్టీసీ రుణగ్రహీతల్లో అత్యధిక వాటా ట్రేడ్ రంగానిది ఉండగా, వాణిజ్య రుణాలు తీసుకుంటున్న ఎన్టీసీ రుణగ్రహీతల సంఖ్య తయారీ రంగంలో అత్యధికంగా (70 శాతం) మేర పెరిగింది. 2025 మార్చి త్రైమాసికంలో విడుదల చేసిన మొత్తం కొత్త రుణాల్లో తయారీ రంగం వాటా 23 శాతంగానే ఉన్నప్పటికీ, ఒరిజినేషన్లో మాత్రం అత్యధికంగా 34 శాతం వాటా నమోదైంది. అయితే, విలువపరంగా ఒరిజినేషన్లలో తయారీ రంగం వాటా గత రెండేళ్లుగా గణనీయంగా తగ్గింది. ప్రొఫెషనల్ సర్వీసులు, ఇతర సర్వీసుల విభాగాల రంగాల వాటా పెరిగింది. ప్రస్తుతం విడుదల చేసిన కొత్త రుణాల్లో వీటి వాటా 36 శాతంగా ఉంది. గత నాలుగేళ్లలో అయిదు పర్యాయాలతో పోలిస్తే పెరిగింది. వాణిజ్య రుణాల్లో మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ అధిపత్యం కొనసాగింది. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో విలువపరంగా మొత్తం ఒరిజినేషన్లలో వీటి సంయుక్త వాటా 48 శాతంగా ఉంది. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, ఢిల్లీలో ఒరిజినేషన్లలో

తయారీ రంగ వాటా ఎక్కువగా ఉండగా, ఉత్తర ప్రదేశ్‌లో ఒరిజినేషన్లలో వాణిజ్య రంగం వాటా ఎక్కువగా ఉంది."ఉద్యోగావకాశాల కల్పనలో, ఎగుమతుల వృద్ధిలో ఎంఎస్ఎంఈల రంగం కీలక పాత్ర పోషిస్తోంది. పరిశ్రమకు గత కొన్నాళ్లుగా రుణ లభ్యత మెరుగుపడినప్పటికీ ఇప్పటికీ రుణ అంతరాలు గణనీయంగా ఉన్నాయి. ఎంఎస్ఎంఈలకు మద్దతు కల్పిస్తే పరిశ్రమ వృద్ధికి, అలాగే మన దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పాటు లభిస్తుంది. కొత్త ఆవిష్కరణలను, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం, ఆర్థిక వనరుల లభ్యతను మెరుగుపర్చడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో మరింతగా పోటీపడేలా ఎంఎస్ఎంఈలకు సాధికారత కల్పించవచ్చు. దీనితో పరిశ్రమ పటిష్టమై, సుస్థిర ఆర్థికాభివృద్ధికి, దేశవ్యాప్తంగా సమ్మిళిత వృద్ధికి దోహదపడగలదు" అని స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బి) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ . మనోజ్ మిట్టల్ తెలిపారు.

"ఎంఎస్ఎంఈలు నిలకడగా వృద్ధిని సాధించాలంటే సాంప్రదాయక రుణాలను పొందడంలో సహాయం, రుణాల నిర్వహణలో మార్గదర్శకత్వం లభించాలి. అలాగే ప్రతికూల పరిస్థితులను అధిగమించేందుకు తగినన్ని ఆర్థిక వనరులు లేదా అవసరమైన మద్దతు లేకపోవడంతో బిజినెస్ సైకిల్‌పరంగా వచ్చే హెచ్చుతగ్గులు ఈ సంస్థలపై విపరీత రకాలుగా ప్రభావం చూపుతాయి. కాబట్టి ఈ రంగానికి మద్దతు అందించడం, ఆర్థికాంశాల సమర్ధవంతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన సాధనాలను సమకూర్చడం కీలకం" అని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఎండీ, సీఈవో భావేష్ జైన్ తెలిపారు.

అలెంబిక్ ఫార్మా అమ్లోడిపైన్ - అటోర్వాస్టాటిన్

టాబ్లెట్లకు యుఎస్ ఎఫ్ డి ఏ ఆమోదం

ముంబై: అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (అలెంబిక్) తన సంస్థిక్ర కొత్త డ్రగ్ అప్లికేషన్ అలోడిపైన్ మరియు అటోర్వా స్టాటిన్ టాబ్లెట్లు యు ఎస్ పి, 2.5 ఎంజి /10 ఎంజి , 2.5 ఎంజి /20ఎంజి , 2.5 ఎంజి /40 ఎంజి , 5 ఎంజి /10 ఎంజి , 5 ఎంజి /20 ఎంజి , 5 ఎంజి /40 ఎంజి , 5 ఎంజి /80 ఎంజి , 10 ఎంజి /10 ఎంజి , 10 ఎంజి /20 ఎంజి , 10 ఎంజి /40 ఎంజి , మరియు 10 ఎంజి /80 ఎంజి కోసం యుఎస్ ఫుడ్ & డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నుండి తుది ఆమోదం పొందినట్లు ప్రకటించింది. ఆమోదించబడిన అండా అనేది ఫార్మాసియా మరియు అప్జాన్ కో. ఎల్ ఎల్ సి రిఫరెన్స్ లిస్టెడ్ డ్రగ్ ప్రొడక్ట్ క్యాడ్యూట్ టాబ్లెట్లు, 2.5 ఎంజి /10 ఎంజి , 2.5 ఎంజి /20ఎంజి , 2.5 ఎంజి /40 ఎంజి , 5 ఎంజి /10 ఎంజి , 5 ఎంజి /20 ఎంజి , 5 ఎంజి /40 ఎంజి , 5 ఎంజి /80 ఎంజి , 10 ఎంజి /10 ఎంజి , 10 ఎంజి /20 ఎంజి , 10 ఎంజి /40 ఎంజి , మరియు 10 ఎంజి /80 ఎంజి లకు చికిత్సాపరంగా సమానం.

అమ్లోడిపైన్ మరియు అటోర్వాస్టాటిన్ రెండింటితో చికిత్స సముచితమైన రోగులలో అమ్లోడిపైన్ మరియు అటోర్వాస్టాటిన్ మాత్రలు సూచించబడతాయి.

హార్మోనీ 2.0 విడుదల చేసిన ఎక్సికామ్



గురుగ్రామ్ : భారతదేశపు ప్రముఖ ఈవీ ఛార్జింగ్ మరియు కీలకమైన పవర్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎక్సికామ్ తమ ఆధునిక &ఇజ& ఫాస్ట్ ఛార్జర్ హార్మొనీ డైరెక్ట్ 2.0 విడుదలను ప్రకటించింది. దృఢమైన విశ్వసనీయత, తెలివైన స్టేషన్ ఆర్కిటెక్చర్ మరియు ఉన్నతమైన యూజర్ అనుభవం లక్ష్యంగా రూపొందించబడింది. ఈ ఉత్పత్తి ఎక్సికామ్ నిర్వహించిన శక్తితో నిండిన పరిశ్రమ కార్యక్రమం 2.0 ప్రారంభించారు. కీలకమైన అనుసరణ అడ్డంకులను నేరుగా పరిష్కరించడానికి రూపొందించబడిన హార్మొనీ డైరెక్ట్ 2.0 భారతదేశ ఈవీ మౌలిక సదుపాయాల ప్రయాణంలో కీలకమైన పురోగతిని సూచిస్తుంది.

"భారతదేశంలో ఈవీ అవలంబనను పెంచడానికి విశ్వసనీయత మరియు నమ్మకాలు కీలకం," అని అనంత్ నహత, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ , ఎక్సికామ్ అన్నారు. "హార్మొనీ డైరెక్ట్ 2.0తో, సంప్రదాయబద్ధమైన ఛార్జింగ్ పరిష్కారాలను అధిగమించే ఉత్పత్తిని మేము రూపొందించాము మరియు మౌలికసదుపాయాల దృఢత్వం, వాణిజ్య కార్యకలాపం, మరియు సహజమైన యూజర్ అనుభవం కోసం కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుంది. ఈ ఉత్పత్తి అంతర్జాతీయ టెక్నాలజీ పోకడలు మరియు స్థానిక మార్కెట్ డిమాండ్ రెండిటి గురించి మా విస్తృతమైన అవగాహనను ప్రదర్శిస్తుంది, భారతదేశపు వృద్ధికి మా నిబద్ధతను దృఢపరుస్తుంది." అన్నారు.

టెక్నాలజీకి మరింత ప్రాధాన్యతనిస్తూ, అన్షుమన్ దివ్యాంషు, సీఈఓ, ఈవీ ఎస్ ఈ బిజినెస్, ఎక్సికామ్ ఇలా అన్నారు, "హార్మొనీ డైరెక్ట్ 2.0 సాటిలేని సామర్థ్యం మరియు కార్యాచరణ మేధస్సును అందించడానికి ఎంతో సూక్ష్మంగా రూపొందించబడింది, ఛార్జ్ పాయింట్ మరియు వాహనాల ఆపరేటర్లకు అత్యంత ప్రధానమైన లక్షణాలు తీసుకువస్తుంది." తెలిపారు.

28న స్కోడా ట్యూబ్స్ లిమిటెడ్ ఐపీవో

ముంబై: స్కోడా ట్యూబ్స్ లిమిటెడ్ యొక్క ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్కు సంబంధించిన బిడ్డింగ్/ఇష్యూ 2025 మే 28 (బుధవారం) ప్రారంభమై 2025 మే 30న (శుక్రవారం) ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ తేదీ 2025 మే 27 (మంగళవారం)గా ఉంటుంది. కనీసం 100 ఈక్విటీ షేర్లకు, ఆ తర్వాత నుంచి 100 షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయొచ్చు. రూ. 10 ముఖ విలువ చేసే ఒక్కో షేరుకు రూ. 130 నుంచి రూ. 140 వరకు ధర శ్రేణి నిర్ణయించబడింది. ఐపీవో కింద రూ. 220 కోట్ల విలువ చేసే షేర్లు తాజాగా జారీ చేయబడతాయి.

ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను ఈ దిగువ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. సీమ్లెస్, వెల్డెడ్ ట్యూబ్స్ మరియు పైపుల తయారీ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు రూ. 76.99 కోట్లు రూ. 110 కోట్ల మొత్తాన్ని అదనపు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం సంస్థ వినియోగించుకుంటుంది. షేర్లు బీఎస్ఈ మరియు ఎన్ఎస్ఈ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయబడతాయి. మోనార్క్ నెట్వర్త్ క్యాపిటల్ లిమిటెడ్ సంస్థ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్గా వ్యవహరిస్తోంది.

మారియట్ ఇంటర్నేషనల్ కొత్త రీజనల్ కలెక్షన్ బ్రాండ్ సిరీస్

ప్రపంచవ్యాప్తంగా తన లాడ్జింగ్ ఆఫర్లను విస్తరిస్తున్న మారియట్ ఇంటర్నేషనల్ మిడ్స్కేల్, అప్పర్ మిడ్స్కేల్ లాడ్జింగ్ విభాగాలకు సంబంధించి తన కొత్త కలెక్షన్ బ్రాండ్ - సిరీస్ బై మారియట్ - ప్రపంచవ్యాప్త ప్రారంభాన్ని ప్రకటించింది. మారియట్ బోన్వాయ్ పోర్ట్‌ఫోలియోలోకి సుస్థిర నాణ్యత, సేవలను అందించే బాగా స్థిరపడిన, ప్రాంతీయంగా సుపరిచితమైన బ్రాండ్లు, హోటళ్లను తీసుకు రావడం ద్వారా మారియట్ ప్రపంచ ఉనికిని ఈ సిరీస్ విస్తరిస్తుందని భావిస్తున్నారు. మారియట్ కు చెందిన ఈ సిరీస్ అతిథులకు మరిన్ని ప్రదేశాలలో సౌకర్యవంతమైన బసలను అందిస్తుంది. అంతేకాకుండా ప్రాంతీయ యజమానులకు ఈ కంపెనీ ప్రఖ్యాత మారియట్ బోన్వాయ్ లాయల్టీ ప్రోగ్రామ్తో సహా మారియట్ ప్లాట్‌ఫామ్ల ప్రయోజనాలను అందిస్తుంది, అదే సమయంలో వారి పోర్ట్‌ఫోలియో స్వతంత్ర గుర్తింపును కొనసాగిస్తుంది.

"సరైన స్థలంలో సరైన ధరకు, చక్కటి ప్రాథమిక సదుపాయాలతో బసను అందించడంలో మారియట్ నిబద్ధతను మారియట్ సిరీస్ మరింతగా పెంచుతుంది" అని మారియట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, సీఈఓ ఆంథోనీ కాపు వానో అన్నారు. "కొత్త, రీజనల్ కలెక్షన్ బ్రాండ్ను సృష్టించడం వల్ల విలువ-స్పృహ ఉన్న ప్రయాణికులకు మారి యట్ చేరువవుతుంది. మా ప్రస్తుత మారియట్ బోన్వాయ్ సభ్యులు, అతిథులకు అదనపు ఎంపికను అంది స్తుంది. స్థానిక యజమానులకు మరిన్ని అనుబంధ అవకాశాలను అందిస్తుంది. అన్నారు.

సూర్య
విజయవాడ
శనివారం
24 మే 2025

రష్యా, ఉక్రెయిన్లపై త్వరలో కీలక నిర్ణయం

ఇప్పటికే ఇరుదేశాల ఖైదీల పరస్పర మార్పిడి పూర్తి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్

ఇంటర్నెట్ డెస్క్: రష్యా- ఉక్రెయిన్ ల మధ్య శాంతిని నెలకొల్పేందుకు అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య జరుగుతున్న శాంతి చర్చలను గురించి ప్రస్తావిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ వైరల్గా మారింది. అందులో ఇరుదేశాల మధ్య ఖైదీల మార్పిడి పూర్తయినట్లు పేర్కొంటూ.. రష్యా- ఉక్రెయిన్కు అభినందనలు తెలిపారు. ఇరుదేశాల మధ్య శాంతిచర్చలు సఫలమయ్యాయని వెల్లడించారు. ఒక్క అడుగే ఓ పెద్ద మార్పునకు కారణమవుతుందని కీలక నిర్ణయం వెలువడబోతోందని రాసుకొచ్చారు. అయితే, ఖైదీల మార్పిడిని రష్యా, ఉక్రెయిన్ ఇంకా ధ్రువీకరించలేదు. ఈ నెలలో ఇరుదేశాల మధ్య ఇస్తాంబుల్ వేదికగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో 1,000 మంది ఖైదీలను మార్పిడి చేసుకోవడానికి మాస్కో, కీవ్ అంగీకరించిన తర్వాత ట్రంప్ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తాజాగా జరిగిన ముందస్తు ఖైదీల మార్పిడిలో ఇరుదేశాలు 205 మంది సైనికులను విడుదల చేశాయి. ఇటీవల ఇరుదేశాలతో ట్రంప్ ఫోన్లో మాట్లాడిన అనంతరం మీడియా ప్రకటన వెలువరుస్తూ.. ఇరుదేశాలు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. అయితే యుద్ధం ముగించే ఉద్దేశం రష్యాకు ఉన్నట్లు తనకు అనిపించడం లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ వ్యాఖ్యానించారు.ఆయన వ్యాఖ్యలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ.. శాంతిస్థాపన పురోగతికి పలు సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ రష్యా నిబద్ధతను ట్రంప్ అంగీకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య చర్చలు సరైన దిశలోనే సాగుతున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే శాంతిస్థాపన అనేది సంఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించడంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇరుదేశాల్లో శాంతి కోసం ఉత్తమమైన మార్గాలను వెతకడం ప్రస్తుతం ముఖ్యమని పేర్కొన్నారు. కాగా కాల్పుల విరమణకు ఇరుదేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి.

ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధిలో ముందున్నాయ్

- బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరు
- గత దశాబ్ద కాలంలో హింసకు పణంగా మారిన నార్త్ఈస్ట్ యువత
- ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం జరగని పని వాటి నిర్మూలన దిశగా అడుగులు
- నిరుద్యోగానికి కేరాఫ్గా నిలచిన రాష్ట్రాలలో ఇప్పుడు యువ వికాసం
- ఇక్కడి అభివృద్ధి వేగవంతమే మా ప్రభుత్వ లక్ష్యం
- 'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రధాని మోడీ

ఢిల్లీ : ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా పురోగమిస్తున్నా యని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటి అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోం దన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రసంగించారు. ఈ ఈవెంట్కు ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్యవేత్తలతో పాటు తదితరులు హాజరయ్యారు. గతంలో ఈశాన్య ప్రాంతం అంటే బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరుగా ఉండేదని, దానివల్ల యువత చాలా అవకాశాలు కోల్పోయారని నరేంద్ర మోదీ అన్నారు. అయితే గత దశాబ్ద కాలంలో నార్త్ఈస్ట్ యువత హింసను వదిలిపెట్టారని తెలిపారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదన్నారు.

గత 11 సంవత్సరాలలో ఈశాన్య ప్రాంతం చూసిన పరివర్తన కేవలం సంఖ్యల గురించి కాదు - ఇది భూమిపై అనుభూతి చెందగల మార్పు. మేము ప్రభుత్వ పథకాల ద్వారా ఈశాన్యంతో సంబంధాన్ని ఏర్పరచుకోలేదు - మేము హృదయం నుండి బంధాన్ని నిర్మించుకున్నాము. మీరు దీనిని విని ఆశ్చర్యపోవచ్చు: మా కేంద్ర ప్రభుత్వానికి చెందిన మంత్రులు 700 కంటే ఎక్కువ సార్లు ఈశాన్యాన్ని సందర్శించారు. మరియు అది సందర్శించడం మరియు వెళ్లడం గురించి మాత్రమే కాదు - రాత్రిపూట బస చేయాలనే నియమం. వారు భూమిని అనుభవించారు, ప్రజల దృష్టిలో ఆశను చూశారు మరియు వారు ఆ నమ్మకాన్ని అభివృద్ధి ఆధారిత విధానంగా మార్చారు. మేము మౌలిక సదుపాయాలను కేవలం ఇటుకలు మరియు సిమెంట్గా చూడలేదు - మేము దానిని భావోద్వేగ అనుసంధానానికి మాధ్యమంగా మార్చాము. యాక్ట్ ఈస్ట్ మంత్రాన్ని స్వీకరించడానికి మేము లుక్ ఈస్ట్ విధానాన్ని దాటి ముందుకు సాగాము మరియు నేడు, మేము ఫలితాలను చూస్తున్నాము. ఒకప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని సరిహద్దు ప్రాంతంగా మాత్రమే పిలిచేవారు. నేడు అది వృద్ధిలో అగ్రగామిగా మారుతోంది.

రైజింగ్ నార్త్ ఈస్ట్ యొక్క ఈ గొప్ప వేదికపై, నేను గర్వం, ఆప్యాయత, స్వంతం మరియు అన్నింటికంటే ముఖ్యంగా, భవిష్యత్తుపై అపారమైన విశ్వాసాన్ని అనుభవిస్తున్నాను. కొన్ని నెలల క్రితం, మేము ఇక్కడ భారత్ మండపంలో అష్టలక్ష్మి పండుగను జరుపుకున్నాము. ఈ రోజు, మేము ఈశాన్యంలో పెట్టుబడి పండుగను జరుపుకుంటున్నాము. చాలా మంది పరిశ్రమల నాయకులు ఇక్కడ గుమిగూడారు. ఇది ఈశాన్య ప్రాంతం పట్ల ప్రతి ఒక్కరికీ ఉన్న ఉత్సాహం, ఉత్సాహం మరియు కొత్త కలలను చూపిస్తుంది. ఈ విజయం కోసం అన్ని మంత్రిత్వ శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ ప్రయత్నాలు అక్కడ పెట్టుబడికి అద్భుతమైన వాతావరణాన్ని సృష్టించాయి. నా తరపున మరియు భారత ప్రభుత్వం తరపున, ఈశాన్య రైజింగ్ సమ్మిట్ విజయవంతం కావాలని మీ అందరికీ శుభాకాంక్షలు.

భారత్ ప్రపంచంలోనే అత్యంత వైవిధ్యభరితమైన దేశంగా పరిగణించబడుతుంది మరియు మన ఈశాన్యం ఈ వైవిధ్యభరితమైన దేశంలో అత్యంత వైవిధ్యభరితమైన భాగం. వాణిజ్యం నుండి సంప్రదాయం వరకు, వస్త్రాల నుండి పర్యాటకం వరకు, ఈశాన్య వైవిధ్యమే దాని గొప్ప బలం. ఈశాన్యం అంటే జీవ ఆర్థిక వ్యవస్థ మరియు వెదురుబీ ఈశా న్యం అంటే టీ ఉత్పత్తి మరియు పెట్రోలియంబీ ఈశాన్యం అంటే క్రీడలు మరియు నైపుణ్యంబీ ఈశాన్యం అంటే పర్యావరణ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందిబీ ఈశాన్యం అంటే సేంద్రీయ ఉత్పత్తుల యొక్క కొత్త ప్రపంచాన్ని సూచిస్తుందిబీ ఈశాన్యం శక్తి యొక్క శక్తి కేంద్రం. అందుకే, ఈశాన్యం మన అష్టలక్ష్మి (ఎనిమిది రకాల శ్రేయస్సు). ఈ అష్టలక్ష్మి ఆశీర్వాదంతో, ఈశాన్యంలోని ప్రతి రాష్ట్రం చెబుతోంది - మేము పెట్టుబడికి సిద్ధంగా ఉన్నాము, మేము నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నాము.

'విక్షిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) నిర్మాణం కోసం తూర్పు భారతదేశం అభివృద్ధి చెందడం చాలా అవసరం. మరియు ఈశాన్యం తూర్పు భారతదేశంలో అత్యంత ముఖ్యమైన భాగం. మాకు, %జూూూ% అంటే కేవలం ఒక దిశ కాదు - ఇది సాధికారత, చర్య, బలోపేతం మరియు పరివర్తనను సూచిస్తుంది. ఇది తూర్పు భారత్ కోసం మా ప్రభుత్వ విధానం. ఇదే విధానం, ఇదే ప్రాధాన్యత, తూర్పు భారత్ను మరియు మన ఈశాన్యాన్ని వృద్ధిలో కేంద్ర దశకు తీసుకువచ్చింది.

కాగా, ఈశాన్య ప్రాంతాన్ని అవకాశాల భూమిగా చేయడం, జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల కీలక వాటాదారులు, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలను ఒకే వేదిక వస్తారని చెప్పారు.

పలు రోడ్షోలు, రాష్ట్ర స్థాయి రౌండ్ టెబుల్ సమావేశం వంటి ప్రీ-సమిట్ కార్యక్రమాల తర్వాత ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిఖరాగ్ర సమిట్లో మంత్రుల సమావేశాలు, బిజినెస్ టు గవర్నమెంట్ సెషన్స్, బిజినెస్ టు బిజినెస్ మీటింగ్స్- పాలసీ ఎగ్జిబిషన్లు వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు.

ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా సుకాంత మజుందార్ జీ, మణిపూర్ గవర్నర్ అజయ్ భల్లా , అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ , అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు , త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా జీ, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా , సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ , నాగాలాండ్ ముఖ్యమంత్రి నీఫియు రియో , మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా , అన్ని పరిశ్రమల నాయకులు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. !

కీలక రంగాలపైనే ఫోకస్! : పర్యటకం, వ్యవసాయ-ఆహార ప్రాసెసింగ్ అనుబంధ రంగాలు, వస్త్రాలు, చేనేత, హస్తకళలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధి, సమాచార సాంకేతికత-సమాచార సాంకేతికత ఆధారిత సేవలు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఇంధనం, వినోదం, క్రీడా రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై ఈ సమిట్ ప్రధానంగా దృష్టి సారించింది.

పాక్ సైనిక పాలనకు మద్దతు

ఐరోపాపై జైశంకర్ తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ : సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ వక్రబుద్ధిని కేంద్రమంత్రి ఎస్.జైశంకర్ విదేశాల్లో ఎండగడుతున్నారు. తాజాగా ఆయన జర్మనీ మీడియాతో మాట్లాడుతూ ఐరోపా దేశాల వైఖరిని ఆక్షేపించారు. సైనిక పాలనకు, సరిహద్దులో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోన్న పాక్కు మద్దతు ఇవ్వడాన్ని ఆయన ప్రశ్నించారు.

"1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కశ్మీర్లో మా సరిహద్దుల వెంట పాక్ రెచ్చగట్టే చర్యలకు పాల్పడుతోంది. ఈ ఎనిమిది దశాబ్దాల కాలంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కలిగిన ఐరోపా దేశాలు.. పాక్ సైనిక పాలనకు మద్దతుగా నిలిచాయి. పశ్చిమ దేశాల నుంచి వచ్చిన మద్దతు ఇంకెవరి నుంచి రాలేదు" అని విమర్శలు చేశారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని భారత్ పలుమార్లు ఐరోపా దృష్టికి తీసుకెళ్లింది. అయినా సరే 2004లో పాక్ను ప్రధాన నాటోయేతర దేశంగా అమెరికా గుర్తించింది. దీనిద్వారా కీలకమైన వ్యూహాత్మక భాగస్వాములకు సైనిక, ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ఉగ్రవాదంపై తాను చేపట్టిన పోరాటంలో భాగంగా ఈ గుర్తింపు ఇచ్చినట్లు తన చర్యను అమెరికా సమర్థించుకుంది. ఆ నిర్ణయంపై భారత్ నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ పరిణామాలను ఉద్దేశించే జైశంకర్ తీవ్రంగా స్పందించారు.

ఇంతకుముందు నెదర్లాండ్స్కు చెందిన మీడియాకు మంత్రి వరుస ఇంటర్వ్యూలు ఇచ్చారు. తన గడ్డపై జరుగుతోన్న ఉగ్రవాద కార్యకలాపాల గురించి పాకిస్థాన్కు తెలియదనే భావనను మంత్రి తీవ్రంగా ఖండించారు. పాక్, ఆ దేశ ఆర్మీ రెండూ ఉగ్రవాద కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నాయన్నారు. పాక్ నేతలు, మరీ ముఖ్యంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ మత ఛాందసవాదంపై జైశంకర్ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

పాక్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టేందుకు భారత్ ప్రయత్నాలు

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆవేదనతో రగిలిపోయిన భారత్.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్ర నాగులకు ఆశ్రయం కల్పిస్తున్న పాక్ పైనా చర్యలకు ఉపక్రమించింది. సింధు నది జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. అఖిలపక్ష సభ్యులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దాయాది చర్యలను తూర్పారబడుతూ.. దౌత్య మార్గాల్లోనూ ఒత్తిడి తీసుకొస్తోంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమని పాకిస్థాన్కు పరోక్షంగా హెచ్చరికలు పంపుతోంది. ఈ క్రమంలోనే పాక్ ఆర్థిక మార్గాలను మూసివేసి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపైనా దెబ్బ కొట్టేందుకు భారత్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే దాయాదికి ఆర్థిక సాయం అందించే ప్రపంచ బ్యాంక్, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్)లను కలవాలని భారత్ యోచిస్తోంది. ప్రపంచ బ్యాంక్ 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం చేస్తుందని పాక్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. జూన్ నెలలో వరల్డ్ బ్యాంక్ దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పహల్గాం దాడిని ఉటంకిస్తూ.. ప్యాకేజీపై పునరాలోచించాలని ప్రపంచ బ్యాంక్కు విజ్ఞప్తి చేసేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్న కారణంతో 2018 జూన్లో పాకిస్థాన్ను 'గ్రే జాబితా'లో చేర్చారు. దీంతో ప్రపంచ ఆర్థికసంస్థల నుంచి నిధులు మంజూరయ్యేవి కాదు. అయితే, ఉగ్రవాదం అణచివేతకు కృషి చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న కొందరిని జైళ్లలో పెట్టడంతో.. 2022 అక్టోబర్లో పాక్ను ఆ జాబితా నుంచి తొలగించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పాక్ను మళ్లీ గ్రే జాబితాలో చేర్చాలని ఎఫ్ఏటీఎఫ్పై భారత్ తీవ్రంగా ఒత్తిడి తీసుకొస్తోంది. ఒకవేళ పాక్ను మళ్లీ ఆ జాబితాలో చేరిస్తే.. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన 2 బిలియన్ డాలర్ల ప్యాకేజీ ఆగిపోయే అవకాశం ఉంది. మరోవైపు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎమ్ఎఫ్) సంస్థ పాకిస్థాన్కు మే 9న 1 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 8,500 కోట్లు) ఆర్థికసాయం మంజూరు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.

ఉగ్రవాదానికి పాక్ స్పాన్సర్

- ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచమంతటికీ తెలిసిపోయింది
- మోదీ సంకల్పం, సైనికుల అద్భుత ప్రదర్శన వల్లే విజయం
- పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకున్న బీఎస్ఎఫ్
- ఆపరేషన్ సిందూర్లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం
- మరోమారు పాకిస్థాన్ పై విరుచుకు పడ్డ హెూం మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ : భారత్లో ఉగ్రవాదం పూర్తిగా పాకిస్థాన్ స్పాన్సర్ చేసినదే అనే వాస్తవాన్ని 'ఆపరేషన్ సిందూర్' బయటపెట్టిందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకుందని తెలిపారు. దిల్లీలో బీఎస్ఎఫ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.

"ఆపరేషన్ సిందూర్లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. అయితే పాకిస్థాన్ ఆర్మీ స్థావరాలు, పౌరులు, వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకోలేదు. ఉగ్రవాదులను టార్గెట్ చేశాం. కానీ ఉగ్రవాదులపై దాడిని తనపై దాడిగా పాక్ భావించింది. అందుకే భారత పౌరులను టార్గెట్ చేసింది. అయినా మన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు విజయం సాధించలేకపోయారు. పాక్ సైన్యం మాత్రం నిషేధిత ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరై, టెర్రరిజానికి మద్దతు పలికింది. వారి చర్యలను ప్రపంచం మొత్తం చూసింది. ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమైంది." అని అమిత్ షా చెప్పారు.

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం, నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం, త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా కొనియాడారు. భారత్ అనేక దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోందన్నారు. 2014కి ముందు దేశంలో చాలా ఉగ్రదాడుల జరిగినా, పాక్కు సరైన సమాధానం ఇవ్వలేదని విమర్శించారు.

"2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. ఈ తర్వాత ఉరిలో మన సైనికులపై ముష్కరులు దాడి చేశారు. వెంటనే సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. ఆ తర్వాత పుల్వామా దాడి జరిగింది. దానికి ధీటైన సమాధానం ఇచ్చాం. ఇప్పుడు పహల్గాంలో మతం అడిగి మరి అమాయక పర్యటకులను చంపారు. అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం"అని కేంద్ర హెూంమంత్రి అన్నారు.

"దేశం మొత్తం సాయుధ దళాలు, బీఎస్ఎఫ్ పట్ల గర్వంగా ఉంది. ఉద్రిక్తతల సమయంలో బీఎస్ఎఫ్ సరిహద్దును వదిలి వెళ్లలేదు. దేశ భద్రతలో బీఎస్ఎఫ్ పాత్ర ప్రశంసనీయం. బంగ్లాదేశ్తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్ఎఫ్ పాత్ర ఉంది. 1965-2025 వరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు సెల్యూట్ చేస్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ రక్షణ ఆయుధాల విజయాన్ని చూశాం. మోదీ నాయకత్వంలో స్వావలంబన వైపు కదులుతామని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. పాకిస్థాన్, బంగ్లాదేశ్ తాలుక రెండు ముఖ్యమైన సరిహద్దులను బీఎస్ఎఫ్ కాపాడుతుంది" అని అమిత్ షా తెలిపారు.

" మా నీరు ఆపితే, మీ గొంతు కోస్తాం"

ఉగ్రవాది హాఫీస్ సయీద్ లాగే పాక్ ఆర్మీ అధికారి బెదిరింపులు..

సింధు జలాల నిలిపివేతపై భారత్ ని బెదిరించే ప్రయత్నం..

పెషావర్ : పాకిస్తాన్ సైన్యం ఉగ్రవాద భాష మారడం లేదు. భారత్ని భయపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. "ఆపరేషన్ సిందూర్" భారత్ చేతిలో చావు దెబ్బలు తిన్నా, పాక్ ఎయిర్ ఫోర్స్ ఆస్తుల్లో 20 శాతాన్ని కోల్పోయినా ఆ దేశానికి బుద్ధి రావడం లేదు. ఉగ్రవాదులు మాట్లాడే భాషలోనే అక్కడి ఆర్మీ అధికారులు మాట్లాడుతున్నారు. గతంలో, సింధు జలాల నిలిపివేతపై లష్కరే తోయిబా ఉగ్రవాది హాఫీస్ సయీద్ మాట్లాడుతూ.. "మీ గొంతులు కోస్తాం" అని భారత్ని బెదిరించే ప్రయత్నం చేశాడు.అయితే, ఇప్పుడు ఆ దేశానికి చెందిన సైనిక అధికారి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ కూడా ఉగ్రవాద భాష మాట్లాడుతున్నాడు. పాకిస్తాన్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో షరీఫ్ మాట్లాడుతూ.. "మీరు మా నీటిని అడ్డుకుంటే, మేము మిమ్మల్ని గొంతు కోసి చంపేస్తాము" అని అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపేసింది. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తేనే ఒప్పందాన్ని మళ్లీ పునరుద్ధరిస్తామని భారత్ స్పష్టం చేసింది.గతంలో లష్కరే తోయిబా చీఫ్, ప్రమాదకర ఉగ్రవాది హాఫీస్ సయీద్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. "మీరు నీటిని ఆపివేస్తే, దేవుడు కోరుకుంటే, మేము మీ శ్వాసను ఆపివేస్తాము, ఆపై ఈ నదులలో రక్తం ప్రవహిస్తుంది" అని ఓ బహిరంగ సభలో అన్నాడు. అఫ్ఘన్ రాజకీయ నాయకురాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ షరీఫ్ వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. "అతను లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ చెప్పిన "భారతదేశం నీటిని ఆపివేస్తే మేము వారి శ్వాసను ఆపివేస్తాము" అనే మాటలను కాపీ చేసినట్లు అనిపిస్తుంది, పాకిస్తాన్ సైనిక వ్యవస్థ గుర్తింపు పొందిన ఉగ్రవాదులతో ఒక స్క్రిప్టు పంచుకుంటుందని నేను అనుకుంటున్నాను" అని వ్యాఖ్యానించారు.

గడ్చిరోలిలో ఎన్కౌంటర్

నలుగురు మావోయిస్టులు మృతి

గడ్చిరోలి: మహారాష్ట్ర-ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్కౌంటర్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పోలీస్ స్పెషల్ కమాండో యూనిట్ సీ-60, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా గడ్చిరోలి జిల్లాలో ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

కవండే ప్రాంతంలో ఇటీవల ప్రారంభించిన ఫార్వార్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్వోబీ) సమీపంలో మావోయి స్టులు ఉన్నట్లు అందిన సమాచారం ఆధారంగా గురువారం మధ్యాహ్నం ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. భారీ వర్షం మధ్య దాదాపు 300 మంది సీ-60 కమాండోలు, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఆపరేషన్ నిర్వహించారని.. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం మావోయి స్టులు కాల్పులు జరపడంతో భద్రతా దళాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయని పేర్కొన్నారు.

దాదాపు రెండు గంటల పాటు కాల్పుల అనంతరం భద్రతాదళాలు గాలించగా నలుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో కొన్ని తుపాకులు, వాకీటాకీ, నక్సల్ సాహిత్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇటీవల ఛత్తీస్గఢ్లోని నారాయణ్పూర్లో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేతతో పాటు 27మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే.

భారత్ - బంగ్లా రక్షణ కాంట్రాక్ట్ రద్దు

భారత్తో మరింత దూరం పెంచుకొన్న బంగ్లాదేశ్

ఢాకా : బంగ్లాదేశ్లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం భారత్తో దూరం జరిగేలా చర్యలు చేపడుతోంది. ఇప్పటికే మహమ్మద్ యూనస్ సలహాలతో పనిచేసే ప్రభుత్వం న్యూదిల్లీకి వ్యతిరేకంగా పలు చర్యలు చేపట్టింది. తాజాగా మరో నిర్ణయం వీటికి తోడైంది. సముద్రంలో వినియో గించే అత్యాధునిక టగ్ బోట్ నిర్మాణం కోసం కోల్కతాకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ గార్డెన్ రీచ్ షిప్బిల్డర్స్-ఇంజినీర్స్(జీఆర్ఎస్ఈ)తో ఉన్న ఓ ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. దీని విలువ రూ. 180.25 కోట్లు. జీఆర్ ఎస్ఈ రక్షణశాఖ కింద పని చేస్తోంది. తాజాగా బంగ్లాదేశ్ ఈ ఒప్పందం రద్దు విషయాన్ని స్టాక్ మార్కెట్కు తెలియజేసింది. "పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ బంగ్లాదేశ్ మాకు ఇచ్చిన ఆర్డర్ను రద్దు చేసుకొంది" అని ఈ-ఫైలింగ్లో పేర్కొంది. ఈ టగ్ బోట్లు ఓడలను నెట్టడానికి, సాల్వేజ్ ఆపరేషన్లకు వినియోగిస్తారు. ఇటీవల కాలంలో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ ముఖ్య సలహాదారు మహ్మద్ యూనస్కు చైనాతో సంబంధాలు బలపడుతున్నాయి. ఈనేపథ్యం లో ఆయన నిర్ణయాలు తరచూ భారత్కు వ్యతిరేకంగా వెలువడుతు న్నాయి. దీనికితోడు చైనా పర్యటనలో ఆయన



మాట్లాడుతూ.. భారత్ ఈశాన్య రాష్ట్రాల చుట్టూ భూభా గంతో మూసుకుపోయాయని.. ఈ ప్రాంతాలకు సముద్రంతో అనుసంధానించేందుకు ఢాకానే దిక్కని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనికితోడు ఆయన కార్యవర్గంలోని వారు తరచూ భారత్లోని ఈ రాష్ట్రాలపై ప్రకటనలు చేస్తున్నారు. ఈ చర్యలు భారత్తో దూరాన్ని పెంచుతు న్నాయి. ఈనేపథ్యంలో ఇటీవల భారత్ ప్రతిచర్యలకు దిగింది. బంగ్లాదేశ్ సరకును మన దేశం మీద నుంచి రవాణాకు ఉన్న అన్ని అనుమతులను రద్దు చేసింది.

కోటా' మరణాలపై సుప్రీం సీరియస్

ఢిల్లీ: రాజస్థాన్లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నీట్, ఐఐటీ కోచింగ్ సెంటర్లకు అడ్డాగా ఉన్న రాజస్థాన్లోని కోటాలో ఈ ఏడాది 14 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. విద్యార్థుల ఆత్మహత్యలపై నమోదైన పిటిషన్లపై జేబీ పార్దివాలా, ఆర్ మహాదేవన్లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం ఏం చేస్తోంది?.. కోటాలో ఆత్మహత్యల నివారణకు ఏం చర్యలు తీసుకున్నారంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలను తేలికగా తీసుకోవద్దంటూ సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఆత్మహత్యలపై సిట్ ఏర్పాటు చేశామని రాజస్థాన్ సర్కార్ తెలిపింది. తదుపరి విచారణ జులై 14కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కాగా, రాజస్థాన్లో కోచింగ్ సెంటర్ హబ్గా పేరు పొందిన కోటాలో విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడడం ఆందోళన కలిగిస్తోంది.

నిరుపేద కుటుంబాల నుంచి పిల్లలు చదువుల ఒత్తిడి తట్టుకోలేకపోవడమో, తల్లిదండ్రులు చేసిన అప్పు వేధిస్తూ ఉండడంతో ఆత్మహత్యలు ఎక్కువైపోతున్నాయన్న అంచనాలున్నాయి. ఈ క్రమంలో విద్యార్థుల ఆత్మహత్యలను దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. ఇది చాలా ఆందోళకరమైన విషయం అంటూ రాజస్థాన్ సర్కార్పై ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థుల ఆత్మహత్యలు కోటాలో మాత్రమే ఎందుకు జరుగుతున్నాయంటూ నిలదీసింది.

సిక్కోలు నక్సల్ బరి నుంచి అడవిలో అన్న

కలాన్ని వదిలి తుపాకీ చేతబట్టిన జీవితం
ఎంటెక్ చదివి, ఏళ్లకు ఏళ్లు అరణ్య వాసం
నారాయణపూర్ ఎన్ కౌంటర్ లో హతమైన నంబాళ్ల

సొంతూరికి దూరంగా దాదాపు నాలుగు దశాబ్దాల అజ్ఞాత వాసం ముగిసిపోయింది. ఎంటెక్ చదివినా ఏళ్లకు ఏళ్లు చేసిన అరణ్య వాసం పూర్తయ్యింది. కలాన్ని వదిలి తుపాకీ చేతబట్టిన ఆయన జీవితం ఆ తుపాకీ గుళ్లకే బలైపోయింది. జియ్యన్నపేటలో పుట్టి.. టెక్కలిలో చదివి.. వరంగల్లో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లి.. ఆపై అడవిలో అన్నగా మారిన నంబాళ్ల కేశవరావు అలియాస్ బసవరాజు ప్రస్థానం ముగిసిపోయింది. చత్తీస్గఢ్ ఎన్ కౌంటర్ లో కేశవరావు హతమయ్యారు. ఈ ఘటనతో సిక్కోలు ఉలిక్కిపడింది. మరిన్ని వివరాలలోకి వెళితే...

శ్రీకాకుళం, పలాస: నలభై ఏళ్ల కిందట ఓ విద్యార్థి అకస్మాత్తుగా ఇంటికి వచ్చి.. తన వాటా ఆస్తి రాసిచ్చేయాలని టీచరైన తండ్రిని కోరారు. ఎందుకని అడిగితే ఆస్తి ఇస్తే.. పేదలకు పంచేస్తా అని చెప్పారు. ఆ విద్యార్థే నంబాళ్ల కేశవరావు. విద్యార్థిగా ఊరి నుంచి, కు టుంబం నుంచి వెళ్లిన కేశవరావు విగతజీవిగా మా రారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు అజ్ఞాత వాసం చేసి అడవిలోనూ ఊపిరి వదిలేశారు. చత్తీస్గఢ్ రాష్ట్రం నారాయణపూర్లో జరిగిన ఎన్కౌంటర్లో నంబాళ్ల కేశవరావు అలియాస్ బసవరాజు చనిపోయిన ఘటనతో సిక్కోలు ఉలిక్కి పడింది. నంబాళ్ల స్వగ్రామమైన కోట‘మ్మాళి మండలం జియ్యన్నపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి. కేశవరావు మరణంతో కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ గ్రామం ప్రస్తుతం గుంభనంగా ఉంది. గతంలో ఒకటి రెండు మార్లు కేశవరావుమృతి వదంతులపై కొందరు స్పందించడంతో వారిని పోలీసులు విచారించారు. దీంతో ప్రస్తుతం ఎవరూ బయట పడడం లేదు.

ఉద్దానంలో.. నంబాళ్ల కేశవరావు ఎన్కౌంటర్లో మృతి చెందారన్న వార్త ఉద్దానంలో దావానలంలా వ్యాపించింది. టెక్కలికి చెందిన ఆయనకు ఈ ప్రాంతం ఉద్యమాలతో నేరుగా సంబంధం లేకపోయినా ఈ ప్రాంతం మావోయిస్టు కేడరుకు, నాటి పీపుల్స్ వార్ పార్టీ కేడరుకు దిశానిర్దేశం చేసిన వ్యక్తి కావడంతో మృతి వార్తతో ఉద్దానం ఉలిక్కిపడింది. పోలీసు వర్గాలు ముందుగా పలాస మండలం బొడ్డపాడు గ్రామానికి ఈ సమాచారం అందించి మృతదేహాన్ని తీసుకొని రావడానికి ఎవరైనా వెళ్తున్నారా అని అడిగారు. తమ గ్రామానితో ఎలాంటి బంధుత్వం లేదని, రాజకీయ బంధుత్వం మాత్రమే ఉందని వారు చెప్పారు. ఒక నాటి పీపుల్స్ వార్లో, నేటి మావోయిస్టు పార్టీలో పనిచేసి ఈ ఉద్దానం ప్రాంతంలో సుమారు 60మంది వరకు కార్యకర్తలు, నాయకులు పోలీసు ఎన్కౌంటర్లలో మృతి చెందారు. నంబాళ్ల కేశవరావు మృతితో ఇక నాయకత్వ స్థానాల్లో ఈ జిల్లా నుంచి ఎవరూ లేరనే తెలుస్తోంది. ఆయన మృతదేహం తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు, మాజీ మావోయిస్టు నాయకులు బయల్దేరి వెళ్తున్నట్టు ఉద్దానం వాసులు చెబుతున్నారు.



ఎన్కౌంటర్ను ఖండన చత్తీస్గఢ్ రాష్ట్రం నారాయణపూర్ మఢ్ అడవుల్లో జరిగిన ఈ ఎన్కౌంటర్ను సి.పి.ఐ.ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ఖండించారు. ఇది బూటకపు ఎన్కౌంటర్ అని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆయన కోరారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు కోరినా వాటిని తిరస్కరించి మన దేశపౌరులైన మావోయిస్టులను ఉగ్రవాదులపై దాడుల కన్నా ఎక్కువగా దాడి చేసి దండకారణ్యంలో ఒక భయంకరమైన వాతావరణాన్ని సృష్టించడం అప్రజాస్వామికమని, పౌర సమాజం వీటిపై తీవ్రంగా స్పందించాలని కోరారు.
పార్టీ సుప్రీం కమాండర్గా ఉన్న ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు (ఎన్కే) అలియాస్ బసవరాజు అలియాస్ గంగన్న ఎవరూ ఊహించని విధంగా ఛత్తీస్గఢ్లో జరిగిన ఎన్కౌంటర్లో పోలీసు తూటాలకు నేలకొరిగారు. మిలటరీ ఆపరేషన్ల నిర్వహణలో దిట్టగా గుర్తింపు పొందిన నంబాల అనేక భారీ దాడులకు వ్యూహకర్తగా వ్యవహరించారు.

మలుపు తిప్పినఎంటెక్.. : ఎంటెక్ చదువుతుండగా కళాశాలలోని మెస్లో జరిగిన చిన్నపాటి వివాదం కేశవరావు జీవితాన్ని మలుపు తిప్పింది. రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ లీడర్గా కేశవరావు ఉన్న సమయంలో మరో విద్యార్థి సంఘం ఏబీవీపీతో జరిగిన వివాదానికి సంబంధించిన కేసులో ఆయన చిక్కుకున్నారు. అరెస్టు చేస్తారన్న సమాచారంతో.. 1980లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన కేశవరావు 1982లో చింతపల్లి ప్రాంతంలో పోలీసులకు పట్టుబడ్డారు. విశాఖపట్టణం సెంట్రల్ జైలులో ఉండి బెయిల్పై బయటకు వచ్చారు. ఆ తర్వాత ఆయన ఆచూకీ లేదు.

ఒక్కసారి కూడా ఇంటికి రాలేదు.. : ఽశవరావు విప్లవ పార్టీలో చేరిన తరువాత ఒక్కసారి కూడా తన స్వగ్రామం జియ్యన్నపేటకు రాలేదు. 1980లో పీపుల్స్ వార్ పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. తొలుత గంగన్న అనే పేరుతో పీపుల్స్ వార్ ఈస్ట్ డివిజన్ కార్యదర్శిగా చేశారు. 1987లో ఈస్ట్ డివిజన్ను విస్తరించి ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ దండకారణ్య కమిటీ ఏర్పాటు ఆయన ఆలోచనే. ఆ కమిటీలో కేశవరావుతో పాటు మల్లోజుల కోటేశ్వరరావు, కటకం సుదర్శన్ కీలకపాత్ర పోషించారు.

ఎల్టీటీఈ ద్వారా శిక్షణ .పొంది : 1990లో కేశవరావు పీపుల్స్వార్ పార్టీ అగ్రనేతగా ఎదిగారు. ఆ తరువాత పీపుల్స్ వార్ పార్టీకి గుండెకాయ వంటి దండకారణ్య కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. కేశవరావు పేలుడు పదార్థాల తయారీ నిపుణుడిగా, మిలటరీ ఆపరేషన్ల వ్యూహ నిపుణుడిగా గుర్తింపు పొందారు. అప్పటి పీపుల్స్వార్ పార్టీ కీలక నేతలు మల్లోజుల కోటేశ్వరరావు, మల్లోజుల వేణుగోపాల్, మల్లా రాజిరెడ్డిలతో కలసి 1987లో మధ్యప్రదేశ్లోని బస్తర్ అడవుల్లో పేలుడు పదార్థాల ప్రయోగం, గెరిల్లా దాడుల్లో శిక్షణ పొందారు. ఎల్టీటీఈ ద్వారా వీరు ఈ శిక్షణ తీసుకున్నారు.

మిలటరీ ఆపరేషన్లకు నేతృత్వం వహించిన ఘనుడు : పీపుల్స్వార్ పార్టీలో ప్రత్యేక మిలటరీ ఆపరేషన్స్ విభాగం ఏర్పాటు చేయాలని 1995లో గణపతి, కేశవరావు భావించారు. ఆ మిలటరీ ఆపరేషన్స్ విభాగానికి బసవరాజు, బీఆర్ పేర్లతో కేశవరావే నేతృత్వం వహించారు. 2001లో పీపుల్స్వార్ 7వ కాంగ్రెస్లో సెంట్రల్ మిలటరీ కమిషన్ ఇన్చార్జిగా నియమితులయ్యారు. అప్పటివరకు దండకారణ్య ప్రాంతానికే పరిమితమైన ఆయన ఆ తర్వాత దేశవ్యాప్తంగా పీపుల్స్వార్ పార్టీ మిలటరీ ఆపరేషన్లను పర్యవేక్షించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఉమ్మడి బిహార్, ఉమ్మడి మధ్యప్రదేశ్, ఒడిశాలో వేలాదిమందికి గెరిల్లా పోరాటంలో శిక్షణ ఇచ్చారు.

సుప్రీం కమాండర్గా..అనేక రకాల దాడులు : పీపుల్స్వార్, మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ సెంటర్(ఎంసీసీ)ను విలీనం చేయడంలో గణపతి, కేశవరావు జోడీ ప్రధాన పాత్ర పోషించింది. గణపతి మొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేయగా.. కేశవరావు మిలటరీ కమిషన్ ఇన్చార్జిగా వ్యవహరించారు. 2016లో వయోభారంతో గణపతి ఆ పదవి నుంచి వైదొలగడంతో ప్రధాన కార్యదర్శి హోదాలో కేశవరావు సుప్రీం కమాండర్గా నియమితులయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్, మహారాష్ట్రలో రెండు దశాబ్దాల పాటు పీపుల్స్వార్/మావోయిస్టు పార్టీ జరిపిన అన్ని ప్రధాన దాడుల వెనుక వ్యూహకర్త నంబాల కేశవరావే అని పోలీసులు చెబుతారు. గెరిల్లా వార్ఫేర్, ఆయుధాల తయారీ, మెరుపు దాడులు చేయడం వంటి అంశాల్లో నంబాల కేశవరావుకు దిట్టగా పేరుంది. స్వతహాగా ఇంజనీరింగ్ చదివి ఉండడంతో ఆ నైపుణ్యాన్ని పార్టీ బలోపేతానికి వినియోగించినట్టు చెబుతారు. పీపుల్స్వార్ చరిత్రలో తొలిసారి 1987లో తూర్పుగోదావరి జిల్లా దారగడ్డలో పోలీసు బలగాలపై గెరిల్లా దళం దాడికి కేశవరావు నేతృత్వం వహించారు. ఆ దాడిలో ఆరుగురు పోలీసులు మరణించారు.

గెరిల్లా పోరాట పంథా బీ గెరిల్లా పోరాట పంథానుఅనుసరిస్తుండటంతో మావోయిస్టు పార్టీ నీడను సైతం నమ్మకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. పార్టీలో ఏదైనా విభాగానికి నిర్దిష్టమైన పనులు తప్ప మొత్తం వ్యవహారంపై అవగాహన ఉండదు. అయితే జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిట్బ్యూరో, సెంట్రల్ మిలటరీ కమిషన్, రాష్ట్ర కమిటీలు, వివిధ డివిజన్ కమిటీలను సమన్వయం చేయడం, ఆర్థిక, ఆయుధ వ్యవహారాలను చక్కదిద్దడం వంటి పనులు చూస్తుంటారు. ఎక్కడ నుంచి ఆయుధాలు వస్తుంటాయి, ఆర్థిక వనరుల ఆనుపానులు ఎక్కడ ఉంటాయి, పార్టీకి సంబంధించిన కీలక నేతలు ఎక్కడ షెల్టర్లలో ఉన్నారనే అంశాలు కూడా ఆయనకే ఎక్కువగా తెలుస్తాయి. ఇప్పటికే పెరిగిన నిర్బంధంతో ఆ పార్టీ విభాగాలు, కీలక నేతలు చెల్లాచెదురయ్యారు. ఇప్పుడు కేంద్ర కార్యదర్శే చనిపోవడంతో పార్టీకి సంబంధించిన వివిధ విభాగాల మధ్య సమన్వయం దెబ్బతినే అవకాశముందని భావిస్తున్నారు.

విద్యార్థి దశ నుంచే విప్లవం వైపు

కేశవరావు స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలంలోని జియ్యన్నపేట. చిన్నప్పుడు తెలివైన విద్యార్థి, మెరుగైన కబడ్డీ ప్లేయర్గా మన్ననలు అందుకున్న కేశవరావు కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామానికి చెందిన నంబాళ్ల వాసుదేవరావు (ఉపాధ్యాయుడు) లక్ష్మీనారాయణమ్మ దంపతులకు 1955లో జన్మించారు. 1 నుంచి 5 వరకు స్వగ్రామమైన జియ్యన్నపేటలో ప్రాథమిక విద్యనభ్యసించారు. ఆ తర్వాత 6 నుంచి 10 వరకు టెక్కలి మండలం తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్లో విద్యనభ్యసించారు. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ పూర్తి చేసి 1971 లో టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ కోర్సులో చేరారు. ఏడాది తర్వాత వరంగల్ రీజినల్ ఇంజినీరింగ్ కళాశాలలో చేరారు. ఆ తర్వాత అక్కడే ఎంటెక్లో చేరారు. అటు నుంచి అటే అడవి బాట పట్టారు. ఆయనకు ఇద్దరు సోదరులు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారుడిగా రాణించిన కేశవరావు విద్యార్థి దశలోనే విప్లవ భావజాలానికి ఆకర్షితుడయ్యారు. విద్యార్థి దశలో తన స్వగ్రామం వచ్చి తనకు రావాల్సిన వాటాను ఆస్తిగా ఇస్తే, పేదలకు పంపిణీ చేస్తానని తండ్రిని అడిగినట్టు సమాచారం. వరంగల్లోని రీజనల్ ఇంజినీరింగ్ కాలేజీలో (ఇప్పటి నిట్) బీటెక్ చేశారు. ఆ సమయంలోనే విప్లవ పార్టీలతో పరిచయాలు ఏర్పడ్డాయి. రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్యూ) సభ్యుడిగా చేరిన ఆయనకు సీపీఐ (ఎంఎల్) అగ్రనేతలు కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తితో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి.

ఒక్కసారి చిక్కినా విదిలించుకుని.. నంబాల కేశవరావు విద్యార్థి సంఘాలు ఆర్ఎస్యూ, ఏబీవీపీ ఘర్షణల్లో ఒక్కసారి మాత్రమే అరెస్టయ్యారు. 1987లో విశాఖపట్నానికి ఒంటరిగా వచ్చిన ఆయన్ను పట్టుకునేందుకు పోలీసులు యత్నించారు. అయితే కబడ్డీ క్రీడాకారుడు కావడంతో చాకచక్యంగా విదిలించుకుని పరారయ్యారు. మిలటరీ ఆపరేషన్ల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఆయనపై రూ.10 లక్షలతో మొదలైన పోలీసు రివార్డు రూ.1.50 కోట్లకు చేరుకుంది.

అత్యధిక రివార్డు కేశవరావుపైనే : పోలీసు శాఖ మోస్ట్వాంటెడ్ లిస్టులో అత్యధిక రివార్డు కేశవరావుపైనే ఉందని సమాచారం. 45 ఏళ్ల క్రితం విద్యార్థిగా ఇంటిని వదిలివెళ్లిన కేశవరావు మావోయిస్టు అగ్రనేతగా ఎదిగి అప్పట్నుంచీ అజ్ఞాతంలోనే జీవితాన్ని గడిపారు. చివరకు అడవిలోనే ప్రాణాలు విడిచారు. కేశవరావు కుటుంబం విశాఖపట్నంలోనే స్థిరపడింది.

బి.వి. రమణ, 94407 40015

అలిపిరి ఘటనకు బాధ్యుడు

2003 అక్టోబర్ 1న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై తిరుపతిలోని అలిపిరిలో క్లైమోర్ మైన్ దాడి వ్యూహం కేశవరావుదే. 2008లో ఒడిశా నాయగఢ్లో పోలీసుల ఆయుధాగారంపై దాడిచేసి వెయ్యికి పైగా ఆధునిక ఆయుధాలను అపహరించుకుపోయిన దాడికి నేతృత్వం వహించారు. 2010లో ఛత్తీస్గఢ్లోని దంతెవాడ జిల్లాలో 76 మంది సీఆర్పీఎఫ్ బలగాలను బలిగొన్న దాడికి వ్యూహకర్త నంబాల కేశవరావే. అంతే కాదు ఆ దాడికి హిడ్మా నేతృత్వం వహించాడు. 2013లో ఛత్తీస్గఢ్ మాజీ మంత్రి, మావోయిస్టులకు వ్యతిరేకంగా సల్వా జడుం వ్యవస్థాపకుడు మహేంద్ర కర్మతో పాటు కాంగ్రెస్ నేత నందకుమార్ మరో 27మందిని బలిగొన్న దాడికి కూడా కేశవరావే వ్యూహకర్త. విశాఖ జిల్లా అరకులో అప్పటి ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు హత్య ఘటనలోనూ కేశవరావు ప్రమేయం ఉందన్న వాదనలు ఉన్నాయి. దీంతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నయాగరా, చింతల్నార్, బలిమెల వంటి దాడులు కూడా ఆయన నేతృత్వంలోనే చోటుచేసుకున్నాయి. శత్రువులుగా భావించిన వారికి మాటల కంటే తూటాలతోనే ఎక్కువ బదులిస్తారనే పేరు మోశారు. కాగా బసవరాజు పేరు ఏపీ, తెలంగాణలో కంటే జార ఒడ్, ఒడిశా, ఛత్తీస్గఢ్ ప్రాంతాల్లో ఎక్కువ ప్రాచుర్యంలో ఉంది.

సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
శనివారం
24 మే 2025

సూర్య సినిమా

'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది



హీరో కార్తిక్ రాజు డిఫరెంట్ కథలతో ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. కౌసల్యా కృష్ణమూర్తి, అథర్వ లాంటి సినిమాలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న కార్తిక్ రాజు ప్రస్తుతం కొత్త మూవీని ప్రారంభించారు. రీసెంట్ సెన్సేషన్'అనగనగా' ఫేమ్ కాజల్ చౌదరి హీరోయిన్‌గా, కార్తిక్ రాజు హీరోగా శ్రీ రామకృష్ణ సినిమా బ్యానర్ మీద గాలి కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'. ఈ సినిమాకు రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నారు. మల్లవరం వేంకటేశ్వర రెడ్డి , రూప కిరణ్ గంజి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్‌గా కీసరి నరసింహ, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా సుబ్బు, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి కుమార్ గుర్రం, మ్యూజిక్ డైరెక్టర్‌గా సురేష్ బొబ్బిలి, గీత రచయితగా కాసర్ల శ్యామ్, కెమెరామెన్‌గా గంగానమోని శేఖర్ పని చేయనున్నారు. 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' సినిమాను శుక్రవారం (మే 23) గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రామా నాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాస రావు, క్రాంతి మాధవ్, హీరో చైతన్య వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్క్రిప్ట్ అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సురేష్ బాబు క్లాప్ కొట్టగా.. హీరో చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్ కి భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు. దర్శకుడు రాజా దుస్సా మాట్లాడుతూలి .. 'ఇదొక పీరియాడికల్ మూవీ. హాస్యంతో పాటు ఎమోషనల్‌గానూ ఈ చిత్రం ఉంటుంది. 1980 లో వరంగల్‌లో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నాము. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం.

హారర్ సస్పెన్స్ థ్రిల్లర్ "ఘటికాచలం"

నిఖిల్ దేవాదుల హీరోగా నటిస్తున్న సినిమా "ఘటికాచలం". ఈ చిత్రానికి కథను అందిస్తూ ఒయాసిస్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ ఎం.సి.రాజు. "ఘటికాచలం" చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు దర్శకుడు అమర్ కామెపల్లి. ఈ సినిమాను మాస్ మూవీ

మేకర్స్ పై ప్రముఖ దర్శకుడు మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నెల 31 "ఘటికాచలం" సినిమా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ లో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు రంగధామ్ మాట్లాడుతూ - "ఘటికాచలం" చిత్రంలో నేను చిన్న రోల్ చేశాను. పాత్ర చిన్నదే అయినా నా క్యారెక్టర్ కీలకంగా ఉంటుంది. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్ గారికి థ్యాంక్స్. మా చిత్రాన్ని మారుతి గారు, ఎస్ కేఎన్ గారు రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. అన్నారు. హీరో నిఖిల్ దేవాదుల మాట్లాడుతూ - నేను చైల్డ్ ఆర్టిస్టుగా 70 సినిమాల వరకు చేశాను. ఇది హీరోగా నా మొదటి మూవీ. చాలా ఎఫర్ట్స్ పెట్టి "ఘటికాచలం" సినిమాకు వర్క్ చేశాం. టెక్నికల్ గా, స్క్రిప్ట్ పరంగా ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకున్నాం. ఈ క్యారెక్టర్ నాకు ఛాలెంజింగ్ గా అనిపించింది. తను ఒక్కో మూడ్ ను బట్టి ఒక్కోలా బిహేవ్ చేస్తుంటాడు. షాట్ పర్ఫెక్ట్ గా వచ్చేవరకు మా డైరెక్టర్ గారు కాంప్రమైజ్ కాలేదు. ఈ క్యారెక్టర్ లో పర్ ఫార్మెన్స్ చూసుకున్నాక సంతృప్తిగా అనిపించింది. మా మూవీ టీజర్ ను లైక్ చేశారు. ఇప్పుడు ట్రైలర్ కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాం. "ఘటికాచలం" చిత్రాన్ని రిలీజ్ చేస్తున్న ఎస్ కేఎన్ కి, మారుతి కి థ్యాంక్స్. నాతో పాటు వర్క్ చేసిన కో ఆర్టిస్టులు అందరికీ థ్యాంక్స్. నా, ఫ్రెండ్స్, మా పేరెంట్స్ ఇక్కడే ఉన్నారు. నేనేం చేసినా వాళ్ల కోసమే. "ఘటికాచలం" సినిమాను ఈ నెల 31న థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేయాలని కోరుతున్నా అన్నారు.

'పరమపద సోపానం' లిరికల్ వీడియో

టాలీవుడ్‌కి అర్ధనారి వంటి హిట్ సినిమాతో హీరోగా తెరంగేట్రం చేసి మంచి పాపులారిటీ సంపాదిం చుకున్న అర్జున్ అంబటి ఆ తర్వాత బిగ్ బాస్ రియాలిటీ షోతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. తాజాగా 'తెప్పసముద్రం' 'వెడ్డింగ్ డైరీస్' వంటి వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నారు. అతను హీరోగా రూపొందిన లేటెస్ట్ మూవీ 'పరమపద సోపానం'. అచ్చమైన తెలుగు టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా ఓ ఇంటరెస్టింగ్ థ్రిల్లర్ ప్రేక్షకుల ముందుకు రానుంది . జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. 'ఎస్.ఎస్.మీడియా' సంస్థ పై గిడిమిట్ల శివ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గుడిమెట్ల ఈశ్వర్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవరిస్తున్నారు. అలాగే ఈ సినిమాకు గతంలో పూరి జగన్నాథ్ వంటి దిగ్గజ దర్శకుడికి అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన నాగ శివ పరమపద సోపానం చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం అందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూలై 11న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ప్రమోషన్లను వేగవంతం చేస్తూ ముందుగా 'చిన్ని చిన్ని తప్పులేవో' అనే లిరికల్ సాంగ్ ను విడుదల చేసింది చిత్ర బృందం. మాస్ మహారాజ్ రవితేజ 'ఈగల్' వంటి సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. 'చిన్ని చిన్ని తప్పులేవో' పాటకి ఆయన అందించిన ట్యూన్ ట్రెండీగా ఉంది. సింగర్స్ పృథ్వీ చంద్ర, అదితి బావరాజు ఆలపించిన విధానం.. రాంబాబు గోశాల అందించిన సాహిత్యం యువతని ఆకర్షించే విధంగా ఉందని చెప్పాలి. విడుదలైన కాసేపటికే ఈ పాటకి సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ లభించింది. సినిమా కూడా ఈ పాటలనే అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు విశ్వసిస్తున్నారు.

విశ్వంభర రెగ్యులర్ షూటింగ్

ఎంటర్‌టైన్‌మెంట్, చరిష్మాతో ప్రేక్షకులను అలరించేందుకు మెగాస్టార్ చిరంజీవి సిద్ధమయ్యారు. ఆయన హీరోగా నటిస్తున్న చమెగా157 బ్లాక్‌బస్టర్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతోంది. వరుస విజయాలు అందించిన అనిల్ రావిపూడికి ఇది చిరంజీవితో తొలి చిత్రం కావడం విశేషం. చిరంజీవి అభిమానులు ఎప్పటి నుంచో ఆయనను మళ్లీ పూర్తి స్థాయి హ్యూమరస్ క్యారెక్టర్ లో చూడాలనుకుంటున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహూ గారపాటి, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సుశ్మిత కొనిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రెస్టీజియస్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి శ్రీమతి అర్చన ప్రజెంట్ చేస్తున్నారు. నయనతార చిరంజీవికి జోడిగా నటిస్తున్నారు. తన అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవిని డైరెక్ట్ చేయాలన్న అనిల్ రావిపూడి నిరీక్షణకు తెరపడింది. హైదరాబాద్‌లో సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. మొదటి రోజు డైరెక్టర్ అనిల్ రావిపూడి చిరంజీవితో పాటు ఇతర నటీనటులపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అనిల్ రావిపూడి లానే చిరంజీవి కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఎంతో ఆసక్తిగా ఉన్నారు. తాజాగా సంక్రాంతికి విడుదలైన "సంక్రాంతికి వస్తున్నాం" ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ తో మంచి జోరు మీదున్న అనిల్ రావిపూడి, తన యూనిక్ ప్రమోషన్లతో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. టెక్నికల్ క్రూ పరిచయ వీడియో, తర్వాత నయనతార ప్రోమో వీడియో ఆడియన్స్‌ని కట్టిపడేసింది.

'థగ్ లైఫ్' నాయకుడు కంటే బిగ్గర్ హిట్ అవుతుంది- హీరో కమల్ హాసన్

ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్" ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హై-ఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్ గా సెన్సేషన క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్' భారీగా విడుదల చేయబోతోంది. మేకర్స్ మీడియా మీట్ నిర్వహించారు. యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ.. ఒక దర్శకుడిగా మణిరత్నం నాయకుడు సినిమాతో ఎలా అయితే అందరినీ సర్‌ప్రైజ్ చేశారో.. థగ్ లైఫ్ తో కూడ ఆయన ఆడియన్స్ ని సర్‌ప్రైజ్ చేయబోతున్నారు. నన్ను ద్రోణాచార్యతో పోల్చారు. కానీ నేను ద్రోణాచార్యుని కాదు. నేను ఇంకా విద్యార్థినే. ఒకరికి నేర్పాలంటే మన ముందు నేర్చుకోవాలి. నేను ఇంకా నేర్చుకుంటూనే ఉన్నాను. మీరు కూడా నాతో పాటు కలిసి నేర్చుకోండి. నేను మణిరత్నం సినిమాలో యాక్ట్ చేయను, జస్ట్ బిహేవ్ చేస్తాను. మేమంతా సినిమా అభిమానులం. సినిమాని ఎప్పుడు కూడా భుజాలపై మోస్తాం. నాజర్ ఆల్రౌండర్. మేము ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నాం. ఇంద్రుడు చంద్రుడు సినిమాకి తనికెళ్ల భరణి రాయాల్సింది. కానీ అది కుదరలేదు. ఆయనతో కలిసి మరింత ప్రయాణం చేయాలని ఉంది. ఆయన ఇంకా ఎక్కువ రాయాలని కోరుకుంటున్నాను. శింబు చైల్డ్ వుడ్ నుంచి నేను తన సినిమాలు చూస్తూ ఉన్నాను. నేను కూడా చైల్డ్ యాక్టర్ నుంచి జర్నీ స్టార్ట్ చేశాను. అందుకే మేము ఎంతో కనెక్ట్ అయ్యాం. ఏదైనా సినిమానే మాకు నేర్పింది. నేను అందుకే ఒక సినిమా విద్యార్థిగానే నన్ను నేను చెప్పుకుంటాను. నేను మనసుపెట్టి చేసిన ప్రతి సినిమా గొప్ప విజయాన్ని సాధించింది. థగ్ లైఫ్ మనసుపెట్టి చేసిన సినిమా. అభిరామి మళ్ళీ ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. ఇది ఒక ఫెంటాస్టిక్స్ టీం తో చేసిన సినిమా. గొప్పగా సెలబ్రేట్ చేసుకునే సినిమా ఇలాంటి సినిమా మళ్లీ మళ్లీ రాదు. అందుకే సినిమాని ప్రమోట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను. ఈ సినిమా నాయకుడు కంటే పెద్ద విజయం సాధిస్తుంది. ఇది నా ప్రామిస్. ఈ సినిమా ఫస్ట్ డే షూటింగ్ అప్పటినుంచి చాలా ఎక్సైట్ మెంట్ ఉంది. ఇప్పటికే కంటిన్యూ అవుతుంది. నేను తెలుగులోనే స్టార్ గా ఎదిగాను. స్టార్ గా నేను పుట్టిన ఇల్లు తెలుగు. అందుకు తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంత మంచి సినిమా మళ్ళీ మళ్ళీ రాదు. అందుకే నా శక్తి వంచన లేకుండా ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. జూన్ 5న సినిమా వస్తోంది. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత మరింత గొప్పగా సెలబ్రేట్ చేసుకుందాం' అన్నారు.

'భైరవం' నుంచి ఫోక్ యాంథమ్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా రాబోతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కెకె రాధామోహన్ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల అందించిన గ్రిప్పింగ్ స్కోర్ ఇప్పటికే సంచలనం సృష్టిస్తోంది. మొదటి మూడు ట్రాక్‌లు మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ లో ఉన్నాయి. ఈరోజు, వారు సినిమా నుండి గుచ్చుమాకే ఫోక్ సాంగ్ ని రిలీజ్ చేశారు. డ్రమ్స్, ఎలక్ట్రిఫైడ్ బీట్స్ ఈ సాంగ్ అదిరిపోయింది. సౌండ్ కలర్ ఫుల్ ఫెస్టివల్ మూడ్‌తో గిచ్చుమాకు సాంగ్ కట్టిపడేసింది. కాసర్ల శ్యామ్ లిరిక్స్ మాస్‌ని ఆకట్టుకునేలా వున్నాయి. ధనుంజయ్ సీపాన, సౌజన్య భగవతుల ఎనర్జిటిక్ వోకల్స్‌తో కట్టిపడేశారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బెస్ట్ డ్యాన్స్ మూవ్స్‌తో అదరగొట్టేశారు. అదితి శంకర్ ప్రజెన్స్ ఆకట్టుకుంది. ఈ ఇద్దరూ కలసి ప్రతి ఫ్రేమ్ ఫెస్టివల్ వైబ్‌తో అలరించారు. ఫోక్ బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించబడిన ఈ పాట సంప్రదాయం, ఉత్సాహంతో అలరించింది. బిగ్ స్క్రీన్ పై ఈ సాంగ్ విజువల్ ట్రీట్ లా ఉండబోతోంది.

డకాయిట్ - ఏక్ ప్రేమ్ కథ' ఫైర్ గ్లింప్స్

అడివిశేష్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్' ఎక్సయిటింగ్ సినిమాటిక్ ఎక్సపీరియన్స్‌ని అందించబోతోంది. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో కథానాయిక నటిస్తోంది. ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ ప్రాజెక్ట్‌లో ఒక పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఒక ఎక్సయిటింగ్ అప్డేట్‌తో వచ్చారు. 'డకాయిట్' ఫైర్ గ్లింప్స్ మే 26న రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో అడివి శేష్ ఇంటెన్స్ లుక్ లో దూరంగా ట్రైన్, కార్ ఫైర్ యాక్సిడెంట్ ని చూస్తూ కనిపించడం ఫైర్ గ్లింప్స్ పై క్యురియాసిటీని పెంచుతోంది. షనీల్ డియో దర్శకత్వం వహించిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్నారు.

సంగీత్ శోభన్ మిస్టరీ ఎంటర్‌టైనర్ 'గ్యాంబ్లర్స్'

మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో కథానాయకుడిగా అందరి హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యూత్‌ఫుల్ క్రేజీ హీరో సంగీత్ శోభన్ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'గ్యాంబ్లర్స్'. ప్రశాంతి చారులింగా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కేసీఆర్ ఫేమ్ రాకింగ్ రాకేష్ పృథ్వీరాజ్ బన్న, సాయి శ్వేత, , జస్వీక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు ఈ సినిమాను రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫస్టలుక్‌ను శుక్రవారం విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " ఇదొక మిస్టరీ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో కొత్త సంగీత్ శోభన్‌ను చూడబోతున్నారు. ఆయన నటనలోని మరో కోణాన్ని ఆవిష్కరించే చిత్రమిది. చిత్రంలో ఉండే థ్రిల్లింగ్ అంశాలు, ట్విస్ట్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయి. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో అన్ని వర్గాలను అలరించే అంశాలున్నాయి. ఇటీవల కేసీఆర్ చిత్రంతో అందరి ప్రశంసలు అందుకున్న రాకింగ్ రాకేష్ ఈ చిత్రంలో ఓ ముఖ్యపాత్రను పోషిస్తున్నాడు. ఆయన పాత్ర కూడా అందర్ని అలరించే విధంగా ఉందిం అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ " మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో సంగీత్ శోభన్‌కు యూత్‌లు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన గత చిత్రాలకు పూర్తి భిన్నమైన పాత్రను ఆయన ఇందులో చేస్తున్నారు. కొత్తకాన్సెప్ట్‌తో పూర్తి థ్రిల్లింగ్ అంశాలతో రూపొందిన ఈ గ్యాంబ్లర్స్ తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు.

స్పోర్ట్స్ కోర్ట్ డ్రామా 'గుర్తింపు'

స్వస్తిక్ విజన్స్ సమర్పణలో స్వగంగా ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మాణంలో కేజేఆర్ హీరోగా తెన్‌పతియాన్ దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోన్న చిత్రం 'గుర్తింపు'. స్పోర్ట్స్ కోర్ట్ డ్రామాగా రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను ఈరోజు రిలీజ్ చేశారు. యథార్థ సంఘటనల ఆధారంగా 'గుర్తింపు' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నిర్మాత మహేశ్వర్ రెడ్డి మూలి మాట్లాడుతూ- " పేదరికంలో ఉన్న ఓ వ్యక్తి.. తన కలల్ని నెరవేర్చుకునేం దుకు క్రీడా రంగంలో ఎదిగిన తీరు, క్రీడా రంగంలో గుర్తింపు కోసం పడిన శ్రమ, చేసిన ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లను అందరికీ కనెక్ట్ అయ్యేలా ఎమోషనల్ డ్రామాగా 'గుర్తింపు' సినిమాను రూపొంది స్తున్నా. ఇప్పటికి 85 శాతం షూటింగ్ పూర్తయింది. ఇంతకు ముందు మా సంస్థలో శివ కార్తికేయన్ చిత్రాన్ని ' వరుణ్ డాక్టర్' పేరుతో అనువదించి మంచి విజయాన్ని అందుకున్నా. ఇటీవల అశ్విన్ బాబు హీరోగా 'శివం భజే' చిత్రం నిర్మించాను" అని తెలిపారు.

'థాంక్యూ డియర్' ఫస్ట్ లుక్

టాలీవుడ్‌లో యువ కథానాయకుడు ధనుష్ రఘుముద్రి నటించిన 'థాంక్ యూ డియర్' చిత్రం ఫస్ట్ లుక్ లాంచ్ ఘనంగా జరిగింది. ప్రముఖ సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఈ ఫస్ట్ లుక్ విడుదలైంది. ఫస్ట్ లుక్‌ను చూసిన తమ్మారెడ్డి, చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ, ఈ సినిమా ధనుష్‌కు మంచి గుర్తింపు తెస్తుందని, యువ బృందానికి ఆశీస్సులు అందజేస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా హీరో ధనుష్ మాట్లాడుతూ, 'థాంక్ యూ డియర్' తన రెండో చిత్రమని, తమ్మారెడ్డి లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ తమ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సినిమా తన కెరీర్‌లో కీలకమైనదని, ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత పప్పు బాలాజీ రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం ధనుష్‌కు గొప్ప పేరు తెస్తుందని, తమ్మారెడ్డి లాంటి ప్రముఖులు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం తమకు ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044